بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి **7** సంచిక **1-2**

వార్షిక చందా 575/-రూ॥

**06-13 జనవరి, 2022 క్రీ, శ.** **06-13 సులహ్, 1401 హి, శ.**

**02-09 జమాది ఉస్సాని 1443 హి, ఖ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَقَدِ اسۡتُہۡزِیَٔ بِرُسُلٍ مِّنۡ قَبۡلِکَ فَحَاقَ بِالَّذِیۡنَ سَخِرُوۡا مِنۡہُمۡ مَّا کَانُوۡا بِہٖ یَسۡتَہۡزِءُوۡنَ

అనువాదం: నీ కంటే పూర్వపు ప్రవక్తలు కూడ పరిహసించబడ్డారు. ఫలితముగా పరిహసించు వారు కూడ పరిహసించబడు శిక్షకే గురైనారు.

**(అన్ఆమ్: 11)**

ఓ ప్రియులారా! ధర్మము మరియు ధార్మిక లక్ష్యయాల కొరకు సేవ చేయు సమయమిది. ఈ అవకాశాన్ని అదృష్టంగా భావించండి. ఇలాంటి అవకాశం మరల ఎన్నడు లభించదు. కావున జకాత్ చెల్లించువారు తప్పకుండా ఇక్కడికి జకాత్‌ను పంపించగలరు. ప్రతి వ్యక్తి తన వృధా ఖర్చులను తగ్గించుకొని, పొదుపుగాబడిన ధనమును దైవ మార్గంలో ఖర్చు చేయండి.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

ఈ ఉపదేశాలన్నింటిని మేమిక్కడ వ్రాయడానికి గల కారణం ఏమిటనగా, మన జమాఅత్ దైవభీతిలో చాలా అభివృద్ధి చెందాలి. ఈ భూమండలంపై ఆవహిస్తున్న దైవాగ్రహం వారి వరకు చేరకుండా ఉండాలి. తావూన్ వ్యాపిస్తున్న ఈ రోజులలో వారు రక్షించబడాలి. నిజమైన ధార్మికత (నిజమైన ధార్మికత చాలా తక్కువగా ఉన్నది) దేవుని సంతృప్తి పరుస్తుంది. సంపూర్ణ విశ్వాసిని దేవుడు సాధారణముగా కాకుండా ఒక సంకేత రూపంలో కాపాడుతాడు. ప్రతి మోసగాడు, అజ్ఞానుడు తనకు తాను ధార్మికుడనని ప్రకటించుకుంటాడు. కాని దేవుని సంకేతాల ద్వారా నిష్టాపరుడని నిరూపించ బడినవాడే అసలైన ధార్మికుడు. నేను దేవున్ని ప్రేమిస్తున్నాను అని ప్రతి ఒక్కరు చెప్పుకోగలరు. కాని ఎవరి ప్రేమను గూర్చి ఆకాశం సాక్ష్యం ఇస్తుందో వారే ప్రేమించు వారగుదురు. తమదే అసలైన మతమని ప్రతి ఒక్కరు వాదించగలరు. కాని ఈ ప్రపంచంలోనే ఒక తేజస్సును అనుగ్రహించునది నిజమైన మతం. తనకు మోక్షం లభిస్తుందని ప్రతి ఒక్కరు భావించవచ్చును. కాని ఈ ప్రపంచంలోనే మోక్షపు తేజస్సును దర్శించుకున్నవారే అసలైన మోక్షపరులు. కావున మీరు దేవున్ని ప్రేమించుటకు ప్రయత్నించుము. తద్వారా మీరు అన్ని రకాల ఆపదల నుండి కాపాడబడుతారు. నిజమైన విశ్వాసి తావూన్ నుండి కాపాడబడుతాడు. ఎందుకనగా అతడు దేవుని రక్షణలో ఉంటాడు. అందుకే మీరు కూడ నిజమైన విశ్వాసులుగా మారండి. తావూన్‌ను గూర్చి దేవుడు చెప్పిన విషయాలను మీరు విన్నారు. అది ఒక ఆగ్రహపు జ్వాల. కావున మీరు ఆ జ్వాల నుండి రక్షించుకొనుడు. నిజాయితితో నన్ను అనుసరించు వ్యక్తి, ద్రోహం చేయని వ్యక్తి, అలసత్వం, నిర్లక్ష్యం వహించని వ్యక్తి, మంచి పనులతో చెడు పనులను కలుపని వ్యక్తి తప్పకుండా కాపాడ బడుతాడు. కాని ఈ మార్గంలో చాలా బద్దకంతో అడుగులు వేయు వ్యక్తి, నిష్టాపరతను పూర్తిగా అనుసరించని వ్యక్తి, లేక ప్రపంచంలో మునిగిపోయినటు వంటి వ్యక్తి వారికి వారే సమస్యలను కొని తెచ్చుకొను వారగుదురు. అన్ని కోణాల నుండి దేవున్ని పట్ల విధేయతను చూపండి. బైఅత్ చేసిన వారిలో తమను తాము పరిగణించుకొను ప్రతి వ్యక్తి తన ఆధాయంతో ఈ జమాఅత్‌కు సేవచేయు సమయమిది. ఏ వ్యక్తి అయినా ఒక్క పైసా చెల్లించు స్థోమతను కల్గియున్నచో అతడు క్రమం తప్పకుండా ప్రతి నెల ఒక్క పైసాను ఈ జమాఅత్‌కు చెల్లించండి. ఎందుకనగా ఆతిథ్య గృహ ఖర్చులే గాకుండా ధార్మిక నిర్వాహణ ఖర్చులు కూడ పెరిగిపోతున్నాయి. వందల సంఖ్యలో అతిథులు వస్తున్నారు. కాని మన వద్ద తగినంత ధనం లేకపోవడం వలన నేటి వరకు అతిథుల కోసం ఒక ఆతిథ్య గృహాన్ని నిర్మించలేక పోయాము. అదే విధముగా మంచాలు కూడ లేవు. మస్జిద్‌ను కూడ పెంచవలసి ఉన్నది. వ్యతిరేకుల ఆరోపణలను ఖండించుటకు రచనలు, ప్రచురణలు కూడ చాలా తక్కువ స్థాయిలోనే జరుగుచున్నాయి. క్రైస్తవులు 50వేల సంఖ్యలో ప్రతులనే గాకుండా ధార్మిక పత్రికలను కూడ ప్రచురిస్తున్నారు. కాని మనం ప్రతి నెల వెయ్యి ప్రతులను కూడ ప్రచురించలేక పోవుచున్నాము. బైఅత్ చేసిన ప్రతి వ్యక్తి ఈ అంశాలను దృష్టియందుంచుకొని తమ స్థోమత మేరకు సహాయాన్ని అందించాలి. అప్పుడే దేవుడు కూడ వారికి సహయంను అందించును. గుర్తుకు వచ్చినప్పుడే నగదును పంపిస్తూ చేసే సహాయం కన్న క్రమం తప్పకుండా ప్రతినెల సాధ్యమైనంత మేరకు చేసే చిన్న సహాయమే చాలా గొప్పది. ప్రతి వ్యక్తి యొక్క స్వచ్ఛత వారి సేవల ద్వారానే గుర్తించ బడుతుంది. ఓ ప్రియులారా! ధర్మము మరియు ధార్మిక లక్ష్యయాల కొరకు సేవ చేయు సమయమిది. ఈ అవకాశాన్ని అదృష్టంగా భావించండి. ఇలాంటి అవకాశం మరల ఎన్నడు లభించదు. కావున జకాత్ చెల్లించువారు తప్పకుండా ఇక్కడికి జకాత్‌ను పంపించగలరు. ప్రతి వ్యక్తి తన వృధా ఖర్చులను తగ్గించుకొని, పొదుపుగాబడిన ధనమును దైవ మార్గంలో ఖర్చు చేయండి. ఏది ఏమైనప్పటికి మీ నిజాయితిని నిరూపించుకోండి. ఫలితముగా అనుగ్రహం మరియు పరిశుద్ధ ఆత్మల బహుమతులను కూడపొందగలరు. ఎందుకనగా ఈఅ బహుమతులు ఈ జమాఅత్‌లో చేరునట్టి వారి కొరకే సిద్ధం చేయబడ్డాయి. మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన పరిశుద్ధాత్మ యొక్క కాంతి ఇతర అన్ని కాంతుల కంటే చాలా గొప్పది. పరిశుద్ధాత్మ కొన్ని సందర్భాలలో పావురం రూపంలో బహిర్గతమైనది. మరి కొన్ని సందర్భాలలో కొంత మంది అవతార పురుషులకు, ప్రవక్తలకు ఆవు రూపంలో బహిర్గతమైనది. మరి కొందరికి తాబేలు లేదా చాప రూపంలో బహిర్గతమైనది. పరిపూర్ణ మానవుడు అనగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించనంత వరకు ఆ పరిశుద్ధాత్మ మానవరూపంలో బహిర్గతం కాలేదు. కాని పరిపూర్ణ మానవుడైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించగానే పరిశుద్దాత్మ కూడ మానవరూపంలో బహిర్గతమైనది. పరిశుద్దాత్మకు అద్భుత శక్తులు న్నందున అది భూమ్యాకాశపు అంచులను తన శక్తులతో నింపడం ద్వారా ఖుర్ఆన్ బోధనలు అన్యారాధన నుండి కాపాడబడినాయి.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(1632) హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా చుట్టు ప్రదక్షణలు చేశారు. ఆ సమయంలో హుజూర్ (స) ఒంటెపై కూర్చొని ఉన్నారు. హుజూర్ (స) హజరే అస్వద్ వద్దకు వచ్చిన ప్రతి సారి తమ చేతిలో ఉన్నటు వంటి ఒక వస్తువును దానివైపు చూపుతూ అల్లాహ్ అక్బర్ అని పలికేవారు.

హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలిఉల్లాహ్ షా గారు ఇలా తెలిపారు: పై హదీస్‌లో అనారోగ్యమని ఎక్కడ ప్రస్తావించబడలేదు కాని అబూ దావూద్ రజి మాత్రం పొందుపర్చిన హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఉల్లేఖనంలో ఈ పదాలు గలవు. అన్న రసూల ల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ ఖదిమ మక్కత వహువ యష్తకీ ఫతాఫ అలా రాహిలతిహీ అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చేరుకున్నారు. ఆ సమయంలో హుజూర్ (స) అనారోగ్యంతో ఉన్నారు. కావున హుజూర్ (స) తమ ఒంటెపై కూర్చొని ప్రదక్షణలు చేశారు. ఒక వ్యక్తి సుదూర ప్రయాణం చేసి మక్కాకు చేరుకున్న తరుణంలో అనారోగ్య మునకు గురైనచో ఇస్లామీయ ధర్మశాస్త్రము వారికి సౌకర్యవంతమైన అవకాశాన్ని కల్పించింది. వారిని హజ్ యాత్ర పుణ్యము నుండి నివారించలేదు. అలాంటి వారు తమ ఒతాము ప్రయాణించిన సాధనాల ద్వారా ప్రదక్షణలు చేయవచయ్చును.

(1633) హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా ఉల్లేఖించారు: నేను అనారోగ్యముగా ఉన్న విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియ జేయుగా, ఒంటెపై కూర్చొని ప్రదక్షణలు చేయమని హుజూర్ (స) అదేశించారు. అలా నేను ప్రదక్షణలు పూర్తి చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా ప్రక్కన నమాజ్ చదువుచున్నారు. హుజూర్ (స) **వత్తూరి వ కితాబిన్ మస్తూరిన్** పఠించారు. (బుఖారి)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. హజ్రత్ ఉమర్ రజిను చూసి మానవ మరియు జిన్నాతుల షైతానులను పారిపోవడాన్ని నేను చూస్తున్నాను.**

**నేను కోరుకున్న చోట ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి తోడుగా ఉంటాడు. అతడు కోరుకున్న చోట నేను అతనికి తోడుగా ఉంటాను. నా తరువాత ఉమర్ బిన్ ఖత్తాబ్ ఉన్నచోట సత్యం అతనికి తోడుగా ఉంటుంది. (హదీస్)**

**హజ్రత్ ఉమర్ రజి నోటి వెంట మనస్సు ద్వారా ప్రశాంతత లభిస్తుంది.**

**రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను గూర్చి ఈ విధముగా తెలిపారు. ఈ ఇరువురు ప్రవక్తలకు, సందేశహరులకు కాకుండా స్వర్గంలో పెద్ద వయస్కులందరికి నాయకులుగా ఉంటారు.**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన ఖులఫాయే రాషిదీన్ ఫారూఖే ఆజం హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహ్ అన్‌హు గారి విశిష్టతలు, ప్రత్యేతల ప్రస్తావన.**

**అమరులు కామ్రాన్ అహ్మద్ పేషావర్, డాక్టర్ మిర్జా నుబైర్ అహ్మద్ గారు, వారి శ్రీమతి ఆయిషా అంబర్ సయ్యదా అమెరికా, చౌద్రీ నసీర్ అహ్మద్ ఆఫ్ కరాచి, సర్దార్ బీబీ సాహెబా దారుల్ రహ్మత్ పశ్చిమ రబ్వా గార్ల విశిష్టతలు, జనాజ నమాజ్‌ల ప్రస్తావనలు.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 12 నవంబర్ 2021, (12 నభువ్వత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగంలో హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా ప్రస్తావన కొనసాగుచుండెను. నేడు కూడ కొనసాగుతుంది. హజ్రత్ హఫ్సా బిన్త్ ఉమర్ రజి హజ్రత్ ఉమర్ రజికు ప్రపంచం పట్ల ఉన్నటు వంటి అయిష్టత, ధార్మికతను గూర్చి ఇలా తెలిపారు: వారు ఒక సందర్భములో తన తండ్రిని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. ఓ అమీరుల్ మోమినీన్! మరొక కథనములో ఈ విధముగా గలదు. ఓ నా తండ్రి! అల్లాహ్ తాల సంపదను విశృతం చేశాడు. మీకు విజయాలను అనుగ్రహించాడు. అమితమైన ధనమును సమకూర్చాడు. అలాంటప్పుడు మరి మీరు ఎందుకు మీ భోజనంలో రుచికరమైన అహారాన్ని తీసుకోవడం లేదు?, మీరు ఎందుకు మొత్తటి దుస్తువులను ధరించడం లేదు?. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా సమాధానం ఇచ్చారు. ఈ విషయంలో నేను మీ నుండే సలహాను తీసుకోదలచాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలో ఎన్ని కష్టాలనుఎదుర్కొనారో నీకు గుర్తు లేదా?. కథకుడు మరల ఇలా తెలిపాడు. వారు రజి హజ్రత్ హఫ్సారజికు పదే పదే ఈ విషయాన్ని గుర్తుచేస్తూ ఉండిపోయారు. ఫలితముగా హజ్రత్ హఫ్సా రజి కన్నీరు పెట్టుకున్నది. మరల హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: అల్లాహ్ ప్రమాణం! నాకు సాధ్యమైనంత వరకు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలు అనుభవించిన జీవిత కష్టాలలో పాలు పంచుకోదలిచాను. తద్వారా నేను కూడ వారి ఇరువురి జీవితాల వలే జీవించిన వాడిని కాగలను.

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ హఫ్సారజితో ఇలా అన్నారు: ఓ హఫ్సా బిన్తే ఉమర్! నీవు నీ జాతి వారి మంచి చెడులను గూర్చి ఆలోచించావు, కాని నీ తండ్రి మంచి చెడులను గూర్చి ఆలోచించ లేదు. ఇలా వ్యవహరించినచో నేను నా జాతి ప్రజలకు ఇంకా ఉత్తమమైన సేవలందిస్తానని నీవు నాకు సలహా ఇచ్చావు. కాని అది నాకు లాభదాయకం కాదు. మరల ఇలా తెలిపారు. నా కుటుంబీకులకు కేవలం నా ప్రాణాలపై, నా సంపదపై మాత్రమే హక్కు గలదు. కాని నా ధార్మికతలో, నా న్యాసవిధానంలో వారికి ఎలాంటి హక్కులేదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 148, జికర్ హిజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996).

అనగా నేను చెల్లిస్తున్న న్యాసమును, చెల్లించు విధానమును గూర్చి మీరు నాకెలాంటి సలహాలు ఇవ్వనవసరం లేదు. ఈ విషయంలో ఈ వ్యవహారంలో సలహాలు ఇచ్చే హక్కు మీకు లేదు.

హజ్రత్ అక్రమా బిన్ ఖాలిద్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ హఫ్సా రజి మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ రజి వారితో పాటు మరి కొందరు వ్యక్తులు హజ్రత్ ఉమర్ రజితో మాట్లాడుతూ ఇలా అన్నారు: ఒకవేళ మీరు మంచి బలమైన అహారాన్ని తీసుకున్నచో మీరు దైవ మార్గంలో పని చేయుటకు మీకు ఎక్కువ శక్తి సామర్థ్యములు లభించును. అందుకు హజ్రత్ ఉమర్ రజి మీరందరు ఈ అభిప్రాయానికే కట్టుబడి ఉన్నారా? అని వారిని అడుగగా, అప్పుడు వారు అవును అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా అన్నారు. మీరు నా పట్ల తీసుకునే శ్రద్ధను నేను అర్థం చేసుకున్నాను. కాని నేను నా ఇరువురు మిత్రులు అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలు ఈ విధమైన జీవనమార్గంలో నడవడంను చూశాను. కావున ఒకవేళ నేను ఆ ఇరువురి మార్గంను వీడినచో నేను వారి ఇరువురిని చేరుకోలేను.

(తారీఖుల్ ఖులఫా రచయిత జలాలొద్దీన్ సుయూతి, పుట 101, ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ అరబి బెహ్రూత్ లిబ్నాన్ 1999).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం భయంకరం మరియు భయ భ్రాంతులకు గురి చేయు కాలం. ఆ కాలంలో హుజూర్ (స) ముసల్మానులకు ఇచ్చిన ఆదేశాలను చూసుకొని వాటి ద్వారా మనం గుణపాఠంను నేర్చుకోవచ్చును. హుజూర్ (స) ఆచరించిన విధానం మరియు సూచించిన సూచనలు ఏమిటనగా,

ఒకటి కంటే ఎక్కువ కూరలను వండుకోవద్దు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి యల్లాహు తాలా అన్హు తమ ఒక జుమా ప్రసంగంలో తహ్‌రీకే జదీద్ పరంపరను గూర్చి వివరిస్తూ ఇలా తెలిపారు. మొత్తానికి వారు ఇలా తెలిపారు: ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు. ఒకటి కంటే ఎక్కువ కూరలను వండకూడదు. ఈ ఆదేశాన్ని ఎంత కఠినముగా ఆచరించారనగా కొందరు అనుచరులు చాలా పిసినారి తనాన్ని చూపించారు. ఆదేశాన్ని మించి పాటించ సాగారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఉమర్‌రజి ముందు ఒకసారి పచ్చడి మరియు ఉప్పును తీసుకొని రాగా, వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే కూరను సిద్ధం చేసుకోవాలని ఆదేశించిన కూడ మీరు నా ముందుకు రెండు కూరలను ఎందుకు తీసుకవచ్చారు అని ప్రశ్నించారు. అందుకు వారిరజితో ఇలా అన్నారు. ప్రజలు హజ్రత్ ఉమర్ రజితో అవి రెండు కాదు, పచ్చడి మరియు ఉప్పు కలిసినప్పుడే ఒక కూర అవుతుందని అన్నారు. అయినా కూడ వారు రజి అంగీకరించలేదు. అవి రెండు కూరలు అని అన్నారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ ఉమర్ రజికు ఉన్నటు వంటి ప్రేమ వలన ఇలా చేసి ఉండవచ్చును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇలా ఆదేశించ ఉండకపోవచ్చును. కాని ఆ పరిస్థితులను చూసినచో ముసల్మానులు సాధారణముగా జీవించవలసిన సమయమని, అందుకే అలా ఆదేశించారని అర్థమవుతుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి వలే నేను ఉప్పు ఒక కూర, పచ్చడి రెండవ కూర అని ఆదేశించడం లేదు. కాని నేను కోరున దేమనగా, నేటి నుండి మూడు సంవత్సరాల వరకు ఈ మధ్య కాలంలో ఒక్కొక్క సంవత్సరం తరువాత మరల నేను ప్రకటన చేస్తాను. కావున ఒకవేళ ఈ మూడు సంవత్సరాలలో భయంకరమైన పరిస్థితులు మారిపోయినచో ఆదేశాలు కూడ మార్చబడును. ఈ యుద్ధంలో మాతో పాటు పాల్గొనాలి అని అనుకున్న ప్రతి అహ్మదీయుడు నేటి నుండి కేవలం ఒకే ఒక కూరతో పరిపెట్టుకుంటామని ఒప్పుకోవాలి. రొట్టే, కూర లేదా అన్నం కూర. ఇది రెండు వంటకాలు కావు. రెండు కలిపి ఒక వంటకం. కాని రొట్టెతో రెండు కూరలు వండుకోవడం, లేదా అన్నంతో రెండు కూరలు వండుకోవడానికి కూడ అనుమతించబడదు.

(ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 15, పుట 426).

తహ్‌రీకే జదీద్‌ను ప్రకటించిన కాలం నాటి విషయాలు ఇవి. ఆనాడు జమాఅత్‌కు అవసరం ఉన్నందున మీ ఖర్చులు తగ్గించుకొని చందాను చెల్లించండి అని ప్రోత్సహించడం జరిగింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేటి పరిస్థితులు అందుకు మెరుగ్గానే ఉన్నాయి. అందుకే నేడు ఈ నిబంధనలు లేవు. అయినా కూడ వృధా ఖర్చులు చేయకుండా జాగ్రత పడాలి.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి వల్లజీన ఇజ అన్ఫఖూ లం యుస్‌రిఫూ వలం యఖ్‌తురూ వ కాన బైన జాలిక ఖవామ (ఫుర్ఖాన్: 68) అనే సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఒకవేళ ఎవరైన అబ్దుర్రహ్మాన్ కావాలనుకున్నచో అందుకు నిబంధన ఏమిటనగా అతడు తన ధనమును ఖర్చు చేయునప్పుడు రెండు విషయాలను గుర్తుంచుకోవాలి. ఒకటి: అతడు తన ధనమును వృధాగా ఖర్చు చేయకూడదు. అనగా అతడు కేవలం రుచుల కొరకు లేదా ఆఢంబరతను చాటడం కొరకు గాకుండా శారీరక దృఢత్వాన్ని మరియు శక్తి సామర్థ్యములను కాపాడుకోవడానికి మాత్రమే అహారంను తీసుకోవాలి. అదే విధముగా అతని వస్త్రాధరణ ఆలంకరణ ప్రాయముగా గాకుండా శరీరాన్ని కప్పి పుచ్చుతూ, దేవుడు అనుగ్రహించిన అవయవాలను రక్షించడం కోసమై ఉండాలి. ఈ క్రమంలో మనం అనుచరుల విధానంను చూసినచో వారు ఇందుకు అనుగుణము గానే ఆచరించేవారు. హజ్రత్ ఉమర్ రజి ఒకసారి సిరియా పర్యటనకు వెళ్ళారు. అక్కడ కొందరు అనుచరులు పట్టు వస్త్రాలను ధరించారు. (పట్టు వస్త్రాలు అనగా పూర్తి పట్టు వస్త్రాలు కావు, కొద్ది మేరకు పట్టు కలిసిన వస్త్రాలు. అసలైన పట్టు వస్త్రాలు కేవలం ఏదేని అనారోగ్య సమయంలో కాకుండా మరే సమయంలో కూడ ధరించకూడదని పురుషులను వారించడమైనది.) హజ్రత్ ఉమర్ రజి తమ తోటి వారితో వారిపై మట్టిని చల్లమని ఆదేశించారు. అనగా చెడుగ భావించారు. ఆపై వారితో మీరు పట్టు వస్త్రాలు ధరించు స్థాయికి ఎదిగిపోయారా? అని మందలించారు. అందుకు ఆయా అనుచరులలో ఒకరు తమ చొక్కాను పైకి తీసి చూపగా ఆ చొక్కా క్రింద ఉన్నితో తయారు చేసిన మందపాటి మరో చొక్క గలదు. దానిని చూపిస్తూ ఆ అనుచరుడు హజ్రత్ ఉమర్ రజితో " మాకు పట్టు వస్త్రాలు ఇష్టమని మేము వాటిని ధరించలేదు. ఈ దేశ ప్రజలు ఇలాంటి వస్త్రాధరణనే ఇష్టపడుతున్నారని, ఈ దేశ ప్రజలు బాల్యం నుండే ఇలాంటి వస్త్రాధరణను ఎంతో ఇష్టముగా, గౌరవముగా భావిస్తారని ధరించాము. ఇక్కడ ప్రజల అభీష్టము మేరకు మాత్రమే మేము మా వస్త్రాధరణను ఈ దేశ పరిస్థితులకు అనుగుణముగా మార్చుకున్నాము గాని మాపై ఎలాంటి ప్రభావం లేదు అని" అన్నారు. ఇక్కడ కూడ అనుచరుల వ్యవహార శైలియే మనకు వృధా ఖర్చులు అంటే ఏమిటో తెలియజేస్తుంది. అనగా అవసరం లేని వాటిపై మరియు ఆలంకరణ ప్రాయమైన, వైభవాన్ని తెలియజేయు వాటిపై ధనంను ఖర్చు చేయకూడదు. మొత్తానికి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. అబ్దుర్రహ్మాన్ కావాలనుకున్న వారు తమ ధనమును వృధాగా ఖర్చుపెట్టరు.

ధనముతో వృధా ఖర్చులు చేయకూడదు, ధనమును ఇతరులకు చూపుటకు ఖర్చు చేయకూడదు, కేవలం ప్రయోజనం మరియు లాభమును చేకూర్చడం కొరకు మాత్రమే ఖర్చు చేయాలి. అదే విధముగా ఖర్చు చేయవలసిన చోట, పెట్టుబడి సమయంలో ఖర్చు చేయకుండా అడ్డుకోకూడదు. అనగా లోభితనం లేదా వృధాతనం గాకుండా ఉండాలి. (లాభధాయకమై ఉండాలి) అదే విధముగా దైవ ఆకాంక్షకు భిన్నముగా కూడ విచ్చల విడిగా ఖర్చు చేయకూడదు. అదే విధముగా అనుమతించ బడిన హక్కులను చెల్లించకుండా కూడ అడ్డుకోరాదు. ధనమును ఖర్చు చేయు విషయంలో అబ్దుర్రహ్మాన్ కొరకు ఈ రెండు నిబంధనలు గలవు. కాని అధికులు హద్దులు మీరి విచ్చిల విడిగా ఖర్చు చేస్తారు లేదా చాలా పిసినారి తనంను ప్రదర్శిస్తారు.

(ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 5, పుట 3-4)

హజ్రత్ ఉమర్ రజి ఆలంకారమైన, వైభవాన్ని తెల్పునట్టి వస్త్రాలను ఎంతగా అయిష్ట పడేవారనగా ఓటమిపాలైన ప్రజలు కూడ అలాంటి వస్త్రాలను ధరించుటను గాని, వారి ముందుకు వచ్చి వారి వైభవాన్ని ప్రదర్శించడాన్ని గాని ఇష్టపడేవారు కాదు. ఈ క్రమంలోనే ఫారసీల సేనాధిపతి హుర్‌ముజాన్ విషయంలో కూడ ఇందుకు తగిన పూర్తి వివరాలు మనకు తెలుస్తాయి. ఈ వివరణ నేను ఇంతకు ముందు కూడ తెలిపారు. ఇక్కడ కూడ నేను మరల గుర్తు చేయడానికి ఆ విషయాన్ని ప్రస్తావించెదను.

తుష్‌తర్ ప్రాంతాన్ని జయించినప్పుడు ఫారసీల సేనాధిపతి హుర్‌ముజాన్ ఆయుధాలను అప్పగించి, స్వయముగా ముసల్మానుల ముందుకు వచ్చి లొంగిపోయాడు. అప్పుడు అతనిని హజ్రత్ ఉమర్ రజి సన్నిధిలో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ క్రమంలో అతడు మదీనాలోకి ప్రవేశించక ముందే అతనిని తీసుక వెళ్ళుచున్న ముసల్మానులు అతని రాచరిక పోకడలను హజ్రత్ ఉమర్ రజి మరియు ముసల్మానులకు చూపించడం కోసం అతనికి పట్టు వస్త్రాలు ధరింపజేశారు. అతనిని హజ్రత్ ఉమర్ రజి ముందుకు తీసుకవచ్చినప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఇతడే హుర్‌ముజానా? అని ప్రశ్నించారు. అందుకు ప్రజలు అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అతనిని మరియు అతడు ధరించిన దుస్తువులను పరిశీలన దృష్టితో చూసి నేను నరకం నుండి అల్లాహ్ అభయాన్ని కోరుచున్నాను మరియు అల్లాహ్ సహాయాన్ని కోరుచున్నాను అని పలికారు. తీసుకవచ్చిన సైనికులు ఇతడు హుర్‌ముజాన్ ఇతనితో మాట్లాడండి అని విన్నవించుకున్నారు. అందుకు వారు రజి నిరాకరించారు. ఆపై అతడు తన పట్టు వస్త్రాలను, వైజ్ర వైడుర్యాలను వీడనంత వరకు సాధ్యం కాదని సమాధానం ఇచ్చారు. ఫలితముగా అతడు అన్నింటిని తీసివేసి సాధారణ దుస్తువులను ధరించగా హజ్రత్ ఉమర్ రజి అతనితో సంభాషించారు. (సేకరణ సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రచయిత అస్సేలాబి పుట 424-425, దారుల్ మాఅరుఫ బెహ్‌రూత్ 2007).

హజ్రత్ ఉమర్ రజి సాధారణ, నిష్కాపరతల ప్రామాణికం ఈ విషయం ద్వారా మనకు తెలుస్తుంది. హజ్రత్ ఉర్వా బిన్ జుబైర్ రజి ఇలా ఉల్లేఖించారు. నేను ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి తమ భుజాలపై నీటి సంచిని మోస్తు రావడాన్ని చూసి ఇలా అడిగాను: ఓ అమీరుల్ మోమినీన్! మీరు రజి ఇలా చేయడం సబబు కాదు. అందుకు వారు రజి ఇలా సమాధానం ఇచ్చారు: నా వద్దకు కొన్ని బృందాలు వినయ, విధేయతలను ప్రదర్శించడానికి వచ్చారు. వివిధ తెగలకు చెందిన వారు బృందాలుగా విధేయతను ప్రదర్శించడానికి వచ్చారు. కావున నా మనస్సులో నా గొప్పతనంను గూర్చిన ఆలోచనలు కలిగాయి. అందుకే నేను ఈ పని చేసి ఆ

గొప్పతనపు ఆలోచనలను దూరం చేసుకుంటున్నాను అని సమాధానం ఇచ్చారు.

(సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి అలీ ముహమ్మద్ అస్సేలాబి పుట 122, దారుల్ ముఅరుఫతు బెహ్రూత్ 2007)

ఈ గొప్పతనపు ఆలోచనలు ఎందుకు కలిగాయి?. అందుకే నేను మంచి నీటి సంచులను మోస్తూ ఆ ఆలోచనలను దూరము చేసుకోవాలని భావించాను.

హజ్రత్ యాహ్యా బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ హాతిబ్ రజి తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. మేము హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజితో పాటు మక్కా నుండి ఒక బృందముగా తిరిగి వస్తున్నాము. అలా మేము జబ్నాన్ లోయల వరకు చేరుకోని అక్కడ బస చేశాము. జబ్నాన్ మక్కా నుండి 25 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక ప్రాంతం పేరు. మరల ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి మాతో ఇలా అన్నారు. నాకు గత రోజులు కూడ గుర్తున్నాయి. నేను నా తండ్రి ఖత్తాబ్ ఒంటెను మేపేవాడిని. వారు చాల కఠిన స్వభావులు. ఒక్కొసారి నేను ఆ ఒంటెలపై కట్టెలను తీసుకపోయేవాడిని, మరోసారి నేను ఆ వాటిపై గడ్డిని తీసుకోనిపోయేవాడిని. కాని నేటి పరిస్థితులను చూసినచో ప్రజలు నా ప్రాంతానికి సుదూర ప్రాంతాల నుండి ప్రయాణిస్తున్నారు. నాపై కూడ ఎవరు లేరు. అనగా నేను చాలా విశాల రాజ్యానికి పాలకుడిని. ఈ రాజ్య ప్రజలు సుదూర ప్రాంతాలను ప్రయాణించి నన్ను కలుసుకోవడానికి వస్తుంటారు. నాపై ప్రాపంచిక పరంగా అధికారం చెలాయించడానికి మరేలాంటి అధికారి లేదు. ఆ తరువాత ఈ పంక్తిని చదివారు.

లా షైయిఅ ఫీమా తరా ఇల్లా బషాషతహు

యబ్ఖల్ ఇలాహు వ యూదిల్ మాలు వల్ వలద

అనగా మీకు కనిపించడానికి వాస్తవమనేది ఏదియును లేదు. ఒక తాత్కాలిక సంతోషం – కేవలం దేవుని ఉనికియే స్థిరత్వమును కల్గియుండును. ధనము, సంతానం అంతరించిపోవును. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 202, ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)(ఫతహుల్ బారి, సంపుటి2, పుట144, ప్రచురణ ఖదీమి కుతుబ్ ఖాన ఆరాఆమ్ బాఘ్ కరాచి).

ఈ అంశంను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి ఇలా తెలిపారు: "హజ్రత్ ఉమర్ రజి హజ్ నుండి వస్తూ ఒక చెట్టు వద్ద నిలబడినారు. హుజైఫా మోహమాట రహితుడు. కావున అతడు ధైర్యం చేసుకోని కారణం అడిగాడు. అందుకు వారు రజి ఇలా అన్నారు. ఒక సమయంలో నేను నా ఒంటెను ఇక్కడే మేపుచుండగా, ఈ చెట్టు క్రింద నా తండ్రి నన్ను చాలా కోపగించుకున్నాడు. కాని నేడు పరిస్థితి ఎలా ఉన్నదనగా, ఒక ఒంటెను ప్రక్కకు పెట్టుము. కొన్ని లక్షల మంది నా కనుసైగలకు తమ ప్రాణాలు అర్పించుటకు సిద్ధముగా ఉన్నారు''.

(హఖాయిఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 3, పుట 326).

ఈ అంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " ఒంటెను కాసే ఒక వ్యక్తి ఒక గొప్ప వైభవంతుడైన చక్రవర్తిగా మారడం ఆశ్చర్యకమైన విషయం కాదా?. కేవలం ప్రాపంచిక పరమైన చక్రవర్తియే గాకుండా ఆధ్యాత్మిక పరంగా కూడ నిలిచారు. ఈ వ్యక్తియే హజ్రత్ ఉమర్ రజి. వారు తమ తొలినాళ్ళలో ఒంటెలను కాసేవారు. ఒకసారి వారు హజ్‌కు వెళ్ళారు. మార్గ మధ్యలో ఒక చోట నిలబడ్డారు. తీవ్రముగా ఎండకాస్తుంది. ప్రజలు ఇబ్బందికి గురికాసాగారు. కాని వారు రజి ఇక్కడ ఎందుకు నిలబడ్డారు? అని అడగడానికి ఎవరికి ధైర్యం సరిపోవడం లేదు. చివరికి హజ్రత్ ఉమర్ రజికు మిత్రుడైన ఒక అనుచరుడిని మీరు వెళ్ళి వారిని అనగా హజ్రత్ ఉమర్ రజితో మీరు ఇక్కడ ఎందుకు నిలబడ్డారు? అని అడిగండి అని అన్నారు. నిజానికి ఏదేని సమస్య తలెత్తినచో హజ్రత్ ఉమర్ రజి ఈ అనుచరుడినే సలహాలు అడిగేవారు. మొత్తానికి ఆ అనుచరుడు హజ్రత్ ఉమర్ రజితో మీరు ముందుకు నడవండి, ఇక్కడ ఎందుకు నిలబడ్డారు? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. నేను ఇక్కడ నిలబడడానికి గల కారణం. ఒకసారి నేను ఒంటెలను మేపుతున్న సమయంలో అలసిపోవడం వలన ఈ చెట్టు క్రిందికి వచ్చి పడుకున్నాను. అంతలోనే నా తండ్రి వచ్చి, నిన్ను ఇక్కడికి పడుకోవడానికే పంపించానా అని నన్ను కొట్టాడు. ఒక సమయంలో నా పరిస్థితి అలా ఉండేది. కాని నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించిన తరువాత అల్లాహ్ తాలా నాకు ఈ స్థానాన్ని కల్పించాడు. ఒకవేళ లక్షల మందికి నేను సైగ చేసినచో వారు నా కోసం ప్రాణాలు అర్పించుటకు సిద్ధముగా ఉన్నారు. ఈ ఘటన ద్వారా మరియు ఇలాంటి మరికొన్ని ఘటనల ద్వారా అనుచరులు ఎలా ఉండేవారో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం ద్వారా వారికి ఏ స్థాయి లభించినదో మనకు స్పష్టముగా అర్థమైపోతుంది. మరెవరు సాధించలేని స్థాయిని, విజ్ఞానమును వారు పొందినారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: ఈ ఘటనను నేను ఎందుకు వినిపించాననగా, ఒక ఒంటెను కాసే వ్యక్తి ప్రాపంచిక పరంగా, ధార్మిక పరంగా ఎవరు సాధించలేని విజ్ఞానాన్ని సాధించాడు. ఒకవైపు ఒంటెలను మేకలను మేపుకునే స్థితిలో విజ్ఞానం నుండి దూరమవడాన్ని చూస్తుంటాము. కాని ఇక్కడ మాత్రం శ్రద్ధగా పరిశీలించినచో నేడు కూడ దేశ చట్టాల పట్ల పూర్తి అవగాహన ఉన్నటు వంటి యూరోపియన్ వ్యక్తులుకూడ హజ్రత్ ఉమర్ రజిను గౌరవముగా గుర్తుచేసుకుంటారు.

ఒక ఒంటెల కాపారికి మరియు చక్రవర్తికి ఎమైన సంబంధం ఉంటుందా?. కాని ఇక్కడ చూసినచో వారు ఎన్ని ఎన్ని కార్యక్రమాలు చేపట్టారనగా, నేడు ప్రపంచీకులందరు వారి ముందుతల వంచుతున్నారు. వారి పాలన దక్షతను గూర్చి గొప్పగా చెప్పుకుంటున్నారు. మరల చూడండి, హజ్రత్ అబూబకర్ రజి ఒక సాధారణ వ్యాపారుడు. కాని నేడు చూడండి. ప్రపంచం మొత్తం ఆశ్చర్యంలో మునిగిపోతుంది. వారికి ఈ అవగాహన, విజ్ఞత, ఆలోచనలు ఎక్కడి నుండి లభించాయి. నేను సమాధానం ఇస్తున్నాను. వారికి ఇవన్నియు పవిత్ర ఖుర్ఆన్ ద్వారా లభించాయి. వారు పవిత్ర ఖుర్ఆన్‌ను శ్రద్ధతో చదివారు. అందుకే ప్రపంచానికి అర్థం కాని ఎన్నో విషయాలు వారికి అర్థమైనాయి. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్ ఎంత గొప్ప ఆయుధమనగా, దాని ద్వారా మనస్సును పరిశుభ్రపర్చుకున్నచో ప్రపంచ విద్యలన్నియు అందులో మనకు కనిపిస్తుంటాయి. ఆపై మానవునిపై ఎంత గొప్ప ద్వారము తెరువబడుతుందనగా, ఎవరు అడ్డుకోవడానికి ప్రయత్నించిన కూడ ఆ విజ్ఞానంను అడ్డుకోలేరు. వారి మనస్సుపై అవతరించే విజ్ఞానంను ఎవరు అడ్డుకోలేరు. కావున ప్రతి ఒక్క మానవునికి కావలసిన దేమనగా, ఖుర్ఆన్‌ను పారయణం చేయాలి. చాలా శ్రద్ధతో పారయణం చేయుటకు ప్రయత్నించాలి.

(అన్వారే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 3, పుట 130–131)

హజ్రత్ ఉమర్ రజి యొక్క వినయ విధేయతలను గూర్చి చూసినచో మనకు ఈ క్రింది కథనాలు లభిస్తాయి. జుబైర్ బిన్ సుఫైర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒక బృందం ఉమర్ బిన్ ఖత్తాబ్ రజితో ఇలా విన్నవించుకున్నదిమో అమీరుల్ మోమినీన్ ! అల్లాహ్ ప్రమాణం! మీ కంటే బాగుగా న్యాయం చేయువారిని, సత్యవంతుడిని, దాంబికుల పట్ల కఠినముగా వ్యవరించు వారిని మరెవరిని కూడ మేము చూడలేదు. నిశ్చయముగా మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రజలలో అందరి కంటే ఉత్తములు. అప్పుడు ఔఫ్ బిన్ మాలిక్ అలా విన్నవించుకునే వ్యక్తితో ఇలా అన్నాడు. అల్లాహ్ ప్రమాణం! నీవు అబద్ధమాడు చున్నావు. నిశ్చయముగా మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వీరి కంటే ఉత్తములను కూడ చూశాము అనగా హజ్రత్ ఉమర్ రజి కంటే ఉత్తములు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఓ ఔఫ్! నీవు చెబుతున్న వ్యక్తి ఎవరు? అని అడిగారు. అప్పుడు ఔఫ్ అబూబకర్ రజి అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా అన్నారు. ఔఫ్ నిజాన్ని పలికాడు. ఆపై ఆ వ్యక్తితో నీవు అబద్ధమాడావు అని అన్నారు. అల్లాహ్ ప్రమాణం! అబూబకర్ రజి కస్తూరి సువాసన కంటే కూడ ఎక్కువ పవిత్రుడు. నేను నా కుటుంబ సభ్యుల ఒంటెల కంటే ఎక్కువ దారి తప్పిన వాడిని.

(కంజుల్ ఆమాల్ సంపుటి 6, కితాబ్ ఫజాయిలుల్ స్సహాబ, కథనము 35624, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు: " హదీస్‌లలో ఇలా గలదు. ఒకసారి హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ అబూబకర్ రజి ఏదో విషయంలో వాదించుకున్నారు. ఈ వాదనలు పెరిగిపోయాయి. హజ్రత్ ఉమర్ రజిది దుడుకు స్వభావం. కావున వాదనలు పెరిగి గొడవలుగా మారక ముందే ఇక్కడి నుండి వెళ్ళిపోవడం శ్రేయస్కరం అని హజ్రత్ అబూబకర్ రజి భావించారు. ఈ క్రమంలోనే హజ్రత్ అబూబకర్ రజి అక్కడి నుండి వెళ్ళిపోవడానికి ప్రయత్నించగా హజ్రత్ ఉమర్ రజి ముందుకు వచ్చి నా ప్రశ్నకు సమాధానం ఇచ్చి వెళ్ళుము అని హజ్రత్ అబూబకర్ రజి చొక్కాను పట్టుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజి వారిని విడిపించుకొనుటకు ప్రయత్నిస్తుండగా వారి చొక్కా

చిరిగిపోయింది. వారు రజి అక్కడి నుండి నేరుగా తమ ఇంటికి వెళ్ళిపోయారు. కాని హ్రజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని నాపై ఫిర్యాదు చేయుటకే వెళ్ళారని హ్రజ్రత్ ఉమర్ రజి భావించి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో తన కారణంను కూడ తెలుపుకోవాలనే ఉద్దేశంతో హ్రజ్రత్ ఉమర్ రజి కూడ వారి వెనుకాలే నడిచారు. కాని మార్గమధ్యలో హ్రజ్రత్ అబూబకర్ రజి కనిపించకుండా పోయారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తనపై ఫిర్యాదు చేయుటకే వెళ్ళారని భావించి హ్రజ్రత్ ఉమర్ రజి కూడ నేరుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. కాని అక్కడికి చేరుకొని చూడగా అక్కడ హ్రజ్రత్ అబూబకర్ రజి కనిపించలేదు. కాని వారి మనస్సు ప్రాయశ్చిత్తానికి గురైనది కావున వారు ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! నేను తప్పు చేశాను. నేను హ్రజ్రత్ అబూబకర్ రజితో కఠినముగా వ్యవహరించాను. హ్రజ్రత్ అబూబకర్ రజి తప్పిదము ఏమి లేదు. తప్పంత నాదే. హ్రజ్రత్ ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్న తరుణంలో ఎవరో హ్రజ్రత్అబూబకర్ రజితో హ్రజ్రత్ ఉమర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో మీపై ఫిర్యాదు చేస్తున్నారని చెప్పారు. వెంటనే హ్రజ్రత్ అబూబకర్ రజి నేను కూడ నా కారణంను తెలియజేయుటకు వెళ్ళాలి. లేనిచో విషయం ఏక పక్షమవుతుంది. నేను కూడ నాఅభిప్రాయాన్ని తెలియజేయాలి అని బయలు దేరినారు. హ్రజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకునే సరికి హ్రజ్రత్ ఉమర్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! నేనే తప్పు చేశాను. నేను హ్రజ్రత్ అబూబకర్ రజితో వాదించాను. నా వల్లనే వారి చొక్కా చినిగిపోయింది. ఈ విషయం వినడంతోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము కోపంతో ఎర్రగా మారింది. హుజూర్ (స) ఇలా అన్నారు: ఓ ప్రజలారా! మీకు ఏమైంది?. ప్రపంచమంతయు నన్ను తిరస్కరిస్తున్న సమయంలో, మీరు నన్ను వ్యతిరేకిస్తున్న సమయంలో హ్రజ్రత్ అబూబకర్ రజి ఒక్కరే నన్ను విశ్వసించారు. అన్ని విధాలుగా నాకు సహకరించారు. మరల విచారం వ్యక్తపరుస్తూ ఇలా అన్నారు. ఇప్పుడు కూడ మీరు నన్ను అబూబకర్ రజిను వదిలి పెట్టరా?. హుజూర్ (స) ఇలా ప్రశ్నించుచుండగా హ్రజ్రత్ అబూబకర్ రజి చేరుకున్నారు. ఇది నిజమైన అభిమాని యొక్క విశిష్టత. కారణాలను వెదకకుండా ఓ రసూలుల్లాహ్ ! నా తప్పేమి లేదు. తప్పంత ఉమర్ రజిదే అని చెప్పకుండా " హ్రజ్రత్ అబూబకర్ రజి చేరుకున్నారు. " వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోపగించుకోవడంను చూసి, ఒక నిజమైన అభిమానిగా తన వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి ఇబ్బంది కలుగకూడదని భావించి" అందుకే హ్రజ్రత్ అబూబకర్ రజి "రావడంతోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు మోకాళ్ళపై కూర్చొని ఓ రసూలుల్లాహ్ (స)! ఇందులో ఉమర్ తప్పిదమేమి లేదు, తప్పంత నాదే అని విన్నవించుకున్నారు. " (ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 27, పుట 313-314)

హ్రజ్రత్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు: ఒకవేళ ఏ మహిళ యొక్క గర్భంను తీయించినచో అందుకు పరిహారంను గూర్చి వారు రజి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అందుకు ముఘీరహ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బానిస లేదా బానిసరాలి యొక్క వెలను పరిహారంగా చెల్లించాలని నిర్ణయించినట్లుగా తెలిపారు. హ్రజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నా రు. నీవు చెబుతున్న విషయాన్ని బలపర్చు ఏ వ్యక్తినైన తీసుకొని రమ్ము అని ఆదేశించగా, ముహమ్మద్‌బిన్ ముసల్మా ఆ విషయాన్ని బలపరుస్తూ ఇలా అన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో నేను ఉండగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగానే తీర్మాణం చేశారు. (సహీ బుఖారి, కితాబుల్ దియ్యాత్, బాబ్ జునైనుల్ మరఅతు కథనం సంఖ్య 6905-6906) అనగా ఎవరైన దౌర్జన్యం చేసి లేదా బలవంతముగానైన ఒక మహిళ గర్భంను తీసివేయించినచో లేదా పైకారణాల వలన దాల్చిన గర్భం వృధా అయినచో అందుకు తప్పకుండా పరిహారంను చెల్లించాలి. దౌర్జన్యం చేసిన వ్యక్తి ఈ పరిహారంను చెల్లించాలి. ఒక బానిసను లేదా ఒక బానిస రాలిని విడిపించాలి.

హ్రజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు. అబూమూసా అష్‌అరీ రజియల్లాహ్ అన్‌హు ఉమర్ రజియల్లాహ్ అన్‌హు వద్దకు రావడానికి అనుమతిని కోరారు. వారు అస్సలాము అలైకుం. నేను లోనికి రావచ్చునా? అని అడిగారు. ఉమర్ రజియల్లాహ్ అన్‌హు మనస్సులో ఒకసారే అనుమతిని కోరారు కదా! అనిమౌనంగా ఉండిపోయారు. కొంత సమయం మౌనంగా ఉండి వారు అస్సలాము అలైకుం, నేను లోనికి రావచ్చునా? అని మరల అడిగారు. ఉమర్ రజి మనస్సుల మరల ఇలా అనుకున్నారు. అనగా సమాధానం మనస్సులోనే ఇచ్చారు. కాని కేవలం రెండవసారియే అనుమతిని అడిగారు కదా! అని మరల మౌనంగా ఉండిపోయారు. మరి కొంత సమయం వరకు మౌనంగా ఉండి వారు మరల అస్సలాము అలైకుం, నేను లోనికి రావచ్చునా? అని అడిగారు. అలా అబూమూసా అష్‌అరీ రజియల్లాహ్ అన్‌హు మూడుసార్లు అనుమతిని కోరి తిరిగి వెళ్ళిపోయారు. వారు మూడు సార్లు అనుమతిని కోరారు. హ్రజ్రత్ ఉమర్ రజి సమాధానం వినిపించనందున తిరిగి వెళ్ళిపోయారు. ఉమర్ రజి అబూ మూసా ఏమి చేస్తున్నారు? అని కాపాల దారుడిని అడిగారు. అందుకు అతడు తిరిగి వెళ్ళిపోయారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఉమర్ రజి వారిని పిలుచుకొని రమ్ము అని ఆదేశించారు. అతడు వారిని తీసుకొని రాగా హ్రజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు మీరు ఇలా ఎందుకు చేశారు? అని అడిగారు. అందుకు వారు నేను సాంప్రదాయ బద్ధముగా నడుచుకున్నాను అని సమాధానం ఇచ్చారు. ఎలాంటి సాంప్రదాయం? అని ఉమర్ రజి అడిగారు. అల్లాహ్ ప్రమాణం! అది సాంప్రదాయమే అని నిరూపించుటకు మీరు ఆధారమును చూపాలి. లేనిచో నేను నీతో కఠినముగా వ్యవహరిస్తాను అని అన్నారు. అబూ సయీద్ ఖుద్రీ మరల ఇలా తెలిపారు. వరు మా వద్దకు వచ్చారు. ఆ సమయంలో మేము అన్సార్‌లతో కూడిన కొందరితో కూర్చొని ఉన్నాము. అబూ మూసా అష్‌రీ ఇలా అన్నారు. ఓ అన్సార్‌లారా! ఇతరుల కంటే ఎక్కువగా మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌ల అవగాహనను కల్గిలేరా?. అల్ ఇస్‌తిఇజాను సలాసున్ అనగా మూడు సార్లు అనుమతిని తీసుకోవాలి. ఒకవేళ మీకు అనుమతి లభించినచో మీరు ఇంట్లోకి వెళ్ళండి, అనుమతి లభించనిచో మీరు తిరిగివెళ్ళండి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలుపలేదా?. అని అడిగారు. ఈ విషయాన్ని విన్న తరువాత వారు నవ్వుకోసాగారు. అబూ సయీద్ ఖుద్రీ మరల ఇలా అన్నారు. నేను నా తలను అబూ మూసా అష్‌రీ వైపు తిప్పాను. పైకి ఎత్తి ఇలా అన్నాను. నీకు లభించే శిక్షలో నేను కూడ భాగస్వామినేజ. మీరు సరైన విషయాన్నే పలికారు అని నేను సాక్ష్యం ఇస్తున్నాను అని అన్నారు. కథకుడు మరల ఇలా అన్నాడు. అప్పుడు వారు అనగా అబూ సయీద్ ఉమర్ రజి వద్దకు చేరుకొని వారికి ఆ హదీస్‌ను గూర్చి తెలిపారు. హ్రజ్రత్ ఉమర్ రజి మంచిది! నాకు ఆ హదీస్‌ను గూర్చి తెలియదు, కాని ఇప్పుడు తెలిసింది అని అన్నారు. "

(సునన్ తిర్మిజి, కితాబుల్ అల్ ఇస్తిఇజాను బాబ్ మా జాఅ ఫిల్ ఇస్తిఇజాను సలాసతున్ హదీస్ 2690).

సహీ ముస్లింలో మరొక కథనము ఈ విధముగా గలదు: హ్రజ్రత్ అబూహురైరహ్‌రజి ఇలా ఉల్లేఖించారు. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టూ కూర్చొని ఉన్నాము. హ్రజ్రత్ అబూబకర్ రజి మరియు హ్రజ్రత్ ఉమర్ రజితో పాటు మరికొంత మంది కూడ ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో నుండి లేచి వెళ్ళిపోయారు. హుజూర్ (స) రావడం ఆలస్యము అయ్యింది. హుజూర్ (స) ఆలస్యం చేసినందుకు మాకు భయమేసింది. మేము లేచి నిలబడ్డాము. అందరి కంటే ముందుగా నాకు ఆందోళన కలుగడంతో నేనే ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను వెదుకుతూ బయటికి వచ్చాను. అలా నేను బనూ నజ్జార్ అనే అన్సార్‌కు చెందిన ఒక తోట వరకు వచ్చాను. ఆ తోట గేటు కోసం నేను నలువైపుల తిరిగి చూసిన కూడ నాకు ఎక్కడ కనిపించలేదు. పరిశీలించి చూడగా బయట ఉన్న ఒక బావి నుండి నీళ్ళ కాలువ తోటలోకి వెళ్ళుచున్నట్లు కనిపించినది. గుంట నక్క నక్కి నక్కి వెళ్ళుచున్నట్లుగా నేను ఆ కాలువ ద్వారా తోటలోకి వెళ్ళాను. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నాను. హుజూర్ (స) అబూహురైరహ్? అని అడిగారు. నేను అవును, నేనే ఓ రసూలుల్లాహ్ అని సమాధానం ఇచ్చాను. అందుకు ఏమైంది? అని మరల హుజూర్ (స) అడిగారు. అందుకు నేను మీరు మా మధ్యలో కూర్చున్నారు. ఒక్కసారిగా అక్కడి నుండి వచ్చారు. కాని మీరు తిరిగి రావడం ఆలస్యం అవడంతో మేము భయపడిపోయాము, అందరి కంటే ముందుగా నాకు ఆందోళన కల్గింది అందుకే నేను ఈ తోటలోకి గుంట నక్క వలే నక్కి నక్కి వచ్చాను, మిగిలిన వారు

నా వెనకాలే ఉన్నారు అని అన్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు తమ చెప్పులను ఇచ్చారు. ఆపై హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ అబూహురైరహ్! నా ఈ రెండు చెప్పులను తీసుకొని వెళ్ళుము. తోట బయట నీకు ఎవరు కలిసినా కూడ వారు అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యదైవం లేదని, మనస్ఫూర్తిగా ఈ విషయానికి సాక్ష్యమిస్తున్నట్లు అంగీకరించినచో అతనికి స్వర్గపు శుభవార్తను అందించుము.

(అబూహురైరహ్ రజి) మరల ఇలా తెలిపారు: నేను బయటికి రాగానే అందరి కంటే ముందుగా హజ్రత్ ఉమర్ రజి నన్ను కలిసారు. వారు నాతో ఓ అబూహురైరహ్ ఈ చెప్పులు ఎక్కడివి? అని నన్ను అడిగారు. ఇవి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పులు, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు వీటిని తమ గుర్తుగా ఇచ్చారు. వీటి ద్వారా నేను పంపబడ్డాను. నేను కలిసిన వ్యక్తి ఒకవేళ అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదని, మనస్ఫూర్తిగా సాక్ష్యాన్నిచ్చినచో అతనికి స్వర్గపు శుభవార్తను అందించమని నన్ను పంపారు అని తెలిపాను. హజ్రత్ అబూహురైరహ్ ఇలా అన్నారు. ఈ విషయం వినగానే హజ్రత్ ఉమర్ రజి ఆవేశానికి గురై నన్ను తమ చేతితో నెట్టివేశారు. నేను వెనుకకు జరిగి పడిపోయాను. మరల వారు ఇలా అన్నారు. ఓ అబూబహురైరహ్! తిరిగి వెళ్ళుము. ఎవరు ఏమి సాక్ష్యమివ్వ వలసిన పని ఏమియు లేదు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తిరిగివెళ్ళాను. ఏడుస్తున్నాను. నా వెనకాలే హజ్రత్ ఉమర్ రజి చేరుకున్నారు. ఓ అబూహురైరహ్! నీకు ఏమంది? అని రసూలుల్లాహ్ సల్లల్లహు అలైహి వసల్లం అడిగారు. అందుకు నేను ఉమర్ నాకు కలిసాడు. మీరు నాకు ఇచ్చి పంపిన విషయాన్ని వారికి తెలియజేశాను. అందుకు ఉమర్ రజి నన్ను తమ చేతితో నెట్టివేశాడు. నేను వెనుకకు జరిగిపడిపోయాను. ఆపై వెనుదిరిగి పొమ్ము అని అన్నారు అని తెలిపాను. అప్పుడు ఓ ఉమర్ నీవు ఇలా ఎందుకు చేశావు? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగారు. హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్(స) ! నా తల్లి దండ్రులు మీకు అంకితం అగుదురుగాకా!. మీరు మీ చెప్పులను అబూబహురైరహ్కు ఇచ్చి ఎవరు కలిసిన కూడ అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవం లేదని, ఈ విషయాన్ని మనస్ఫూర్తిగా పలికినచో వారికి స్వర్గపు శు భవార్తను ఇవ్వుము అని పంపించారా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. మీరు అలా చేయకండి. ప్రజలు కేవలం ఈ విషయాన్నే నమ్ముకుంటారని నా భయం. మీరు వారిని సత్కార్యములను చేయనీయండి. మంచిని చేయమనే ఆదేశాలు, ఆజ్ఞలను ఆచరించునట్లు చేయండి. తద్వారా వారు నిజమైన విశ్వాసులుగా మారిపోతుంటారు. లేనిచో కేవలం ఈ విషయాన్నే అనగా లా ఇలాహ ఇల్లల్లాహు ను పలకడంతోనే స్వర్గం లభిస్తుందని నమ్ముకుంటారు అని విన్నవించుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అల్లాగైనచో వదిలివేయుము అని అన్నారు. (సహి ముస్లిం కితాబుల్ ఈమాన్, బాబ్ అద్దలీలు అలా అన్ మిన్ మాత అల తౌహీదు వ దఖలల్ జన్నతు ఖత్అన్ హదీస్ 147) మంచిది. అలాగే నడుచుకుందాం. హజ్రత్ ఉమర్ రజిది చాలా జాగ్రత పాటించు స్వభావం.

హజ్రత్ ఉమర్ రజిను చూసి దెయ్యం కూడ పారిపోతుంది. ఈ విషయాన్ని గూర్చి కొన్ని కథనాలు గలవు. సహి బుఖారిలో ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ సయిద్ బిన్ వఖాస్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి రావడానికి అనుమతిని కోరారు. ఆ సమయంలో హుజూర్ (స) వద్ద కొందరు ఖురైష్ మహిళలు కూర్చొని ఉన్నారు. వారు హుజూర్ (స)ను కొన్ని విషయాలను అడిగి తెలుసు కుంటున్నారు. హుజూర్ (స)కు తమ అధిక ఖర్చులను గూర్చి వివరించుకుంటున్నారు. హుజూర్ (స) కంటే గట్టిగా మాట్లాడుచున్నారు. హజ్రత్ ఉమర్ రజి లోనికి రావడానికి అనుమతిని కోరగా వారు అక్కడి నుండి లేచి త్వరత్వరగా పరదా చాటుకు వెళ్ళారు. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ ఉమర్ రజిను లోనికి రావడానికి అనుమతించారు. హజ్రత్ ఉమర్ రజి లోనికి వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వస్లం వారిని చూసి నవ్వుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ మిమ్ములను ఎల్లప్పుడు నవ్వుతూనే ఉండునట్టు చేయునుగాకా! అని అన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నా వద్ద ఇప్పటి వరకు కూర్చున్నటు వంటి మహిళలను చూసినచో నాకు నవ్వు వస్తుంది. వారు నీ మాటలను వినగానే త్వరత్వరగా పరదా చాటుకు వెళ్ళారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ ! నా కంటే ఎక్కువ వారు మీతో భయపడాలి కదా! అని అన్నారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ మహిళలను ఉద్దేశిస్తూ గట్టిగా ఇలా అన్నారు. ఓ మీ ప్రాణాలకు మీరే శత్రువులారా! మీరు నన్ను చూసి భయపడుచున్నారా? రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసి భయపడడం లేదా? అని అడిగారు. అందుకు వారు మీరు చాలా కఠిన స్వభావులు, కఠిన హృదయులు, కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా కారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ ఖత్తాబ్ కుమారుడా! వినుము. నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! నీవు నడుస్తున్న దారిని ఒకవేళ షైతాన్ చూసినచో అది భయంతో ఆ దారిని వదిలి మరోక దారిని ఎంచుకుంటుంది. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్హాబున్నబి , బాబ్ ఫజాయిలుల్ హజ్రత్ ఉమర్ రజి హదీస్ 3638).

హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంటికి వస్తున్నారు. పిల్లలు, పెద్దలు గట్టిగట్టిగా అరవడంను మేము విన్నాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడ్డారు. అక్కడ నిగ్రోజాతికి చెందిన ఒక మహిళ నృత్యాన్ని ప్రదర్శిస్తున్నది. పిల్లలు ఆ మహిళ చుట్టు గుమికూడారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయిషా రమ్ము అటు చూడుము అని అన్నారు. నేను ముందుకు వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భుజముపై నా గదుమను ఆనించి చూస్తున్నాను. నా గదుమ హుజూర్ (స) తల మరియు భుజము మధ్యలో ఉన్నది. కొంత సమయం తరువాత చూశావా? అని హుజూర్ (స) నన్ను అడిగారు. అందుకు నేను నాపై హుజూర్ (స)కు ఎంత ప్రేమ ఉన్నదో తెలుసుకోవడం కోసం ఇంకా చూడలేదు అని అన్నాను. హజ్రత్ ఉమర్ రజి అటు నుండి రావడంను చూసి ప్రజలు అక్కడి నుండి పారిపోసాగారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. మానవులు జిన్నాతుల షైతాన్లు కూడ హజ్రత్ ఉమర్ ను చూసి పారిపోతుంటాయి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. నేను కూడ అక్కడి నుండి బయలుదేరినాను.

(సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్ బాబ్ ఖౌల ఇన్న షైతాన్ లి యఖాపు మిన్క యా ఉమర్ హదీస్ 3691).

హజ్రత్ బురైదహ్ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక యుద్ధం కొరకు బయలు దేరినారు. యుద్ధం నుండి తిరిగి వచ్చిన సమయంలో ఒక నిగ్రో జాతికి చెందిన మహిళ వచ్చి ఓ రసూలుల్లాహ్ మీరు క్షేమముగా తిరిగి వచ్చినచో నేను డబ్బు వాయిస్తూ పద్యాలు పాడుతాను అని సంకల్పించుకున్నాను అని విన్నవించుకున్నది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ నీవు సంకల్పించుకున్నచో దప్పుకొట్టుము లేనిచో అవసరం లేదని అన్నారు. కావున ఆ మహిళ దప్పు వాయించింది. హజ్రత్ అబూబకర్ రజి వచ్చారు. అయినా కూడ వాయిస్తూనే ఉన్నది. హజ్రత్ అలీ రజి వచ్చారు. అయినా కూడ దప్పు వాయిస్తూనే ఉన్నది. హజ్రత్ ఉస్మాన్ రజి వచ్చారు. అయినా కూడ వాయిస్తూనే ఉన్నది. అంతలోనే హజ్రత్ ఉమర్ రజి వచ్చారు. వెంటనే ఆ మహిళ దప్పును నేలపై పెట్టి దాని మీద కూర్చున్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ ఉమర్ ! నిన్ను చూసి షైతాన్ కూడ భయపడుతుంది. నేను వచ్చినా కూడ ఈ మహిళ దప్పు వాయించినది. అబూబకర్ వచ్చినా కూడ వాయించినది, అలీ వచ్చిన కూడ వాయించినది, ఉస్మాన్ వచ్చినా కూడ వాయించినది. కాని ఓ ఉమర్ ! నీవు రావడంతోనే వాయించడం మానివేసింది. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఖౌల అన్న షైతాను లియఖాపు మన్కా యా ఉమర్ హదీస్ 3690).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజితో ఇలా అన్నారు. నీవు నడుస్తున్న దారిని ఒకవేళ షైతాన్ చూసినచో అది మరో దారిని ఎంచుకుంటుంది. నిన్ను చూసి భయపడుతుంది. ఈ ఆధారాన్ని చూసినచో షైతాన్ హజ్రత్ ఉమర్ రజిను చూసి ఒక బలహీన మానవుని వలే పారిపోతుంది. " (నూరుల్ హఖ్ భాగం 1, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 143)

హజ్రత్ ఉమర్ రజి మాటలు మరియు మనస్సు వెలువడు సత్యంనుగూర్చి ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. హజ్రత్

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా సత్యాన్ని ఉమర్ నాలుకపై మనస్సుపై కొనసాగించాడు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, ఇన్నల్లాహ్ జఅలల్ హఖ్ఖ అలా లిసాని ఉమర్ వ ఖల్బిహీ, హదీస్ 3682)

హ్జ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి తన సోదరుడు ఫజల్‌ను ఆధారం చేసుకొని ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను ఇలా విన్నాను. నేను కోరుకున్న చోట ఉమర్ నాతో పాటు ఉంటాడు. అతడు కోరుకున్నచోట నేను అతనితో ఉంటాను. నా తరువాత ఉమర్ బిన్ ఖత్తాబ్ ఎక్కడైతే ఉంటాడో అక్కడ అతనితో సత్యం ఉంటుంది. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్, సేకరణ, ఇబ్నుల్ జూజి, పుట 21, అల్ మత్బఅతు మిస్‌రియ్యతు అల్ జహర్)

హ్జ్రత్ అలీ రజి ఇలా తెలిపారు: హ్జ్రత్ ఉమర్ రజి మనస్సు మరియు నోటి నుండి సంతృప్తి వెలువడుతుందని మేము పరస్పరం చర్చించుకునేవారము. (కంజూలుల్ ఆమాల్, సంపుటి 6, భాగం 12, కితాబుల్ ఫజాయిల్, ఫజాయిలుల్ ఉమర్, కథనము 35870, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్రూత్ 2004).

హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు: " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒక శ్రీమతితో ఇలా అన్నారు. నా ప్రయాణానికి కావలసిన సామాగ్రిని సిద్ధము చేయండి. వారు సామాగ్రిని సిద్ధం చేయడం ప్రారంభించారు. హ్జ్రత్ ఆయిషా రజితో సత్తూ లేదా పప్పు గింజలను వేయించి సిద్ధము చేయుమని అన్నారు. ఆ రోజులలో ఇలాంటి ఏర్పాట్లే చేసేవారు. కావున వారు పప్పు దాన్యాలలో ఉన్నటు వంటి మట్టి పెద్దలను వేరు చేయసాగారు. హ్జ్రత్ అబూబకర్ రజి కుమార్తె ఇంటికి వచ్చారు. వారు ఈ ఏర్పాట్లను చూసి ఆయిషా రజి ఏం జరుగుతుంది?, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని ప్రయాణానికైన వెళ్ళుచున్నారా? అని అడిగారు. అందుకు వారు బహుశా ప్రయాణ ఏర్పాట్లయి ఉండవచ్చును, హుజూర్ (స) ప్రయాణంను గూర్చి తెలిపారు. ఏదైన యుద్ధానికి వెళ్ళుచున్నారా? అని మరల అడుగగా, నాకు ఏమి తెలియదు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం నా ప్రయాణం కోసం ఏర్పాట్లు చేయండి అని ఆదేశించారు కావున మేము సిద్ధం చేస్తున్నాము అని సమాధానం ఇచ్చారు. రెండు మూడు రోజుల తరువాత హుజూర్ (స) హ్జ్రత్ అబూబకర్ రజి మరియు హ్జ్రత్ ఉమర్ రజిలను పిలిపించారు. ఆపై ఇలా అన్నారు. చూడండి!. ఖుజాఅకు చెందిన కొందరు వ్యక్తులు ఇక్కడి వచ్చారు. ఆ తరువాత ఈ ఘటన చోటు చేసుకున్నది. అల్లాహ్ తాలా నాకు ఈ విషయాన్ని గూర్చి ముందుగానే తెలిపాడు. అనగా వారు ద్రోహానికి పాల్పడ్డారు." అనగా మక్కా వారు ద్రోహానికి పాల్పడ్డారు." మనం వారితో ఒప్పందం చేసుకున్నాము. కాని ఇప్పుడు మనం మక్కా వారి ధైర్య సహసాలను, బలబలాను చూసి మనం వారిని ఎదురించనిచో భయపడినచో ఇది విశ్వాసానికి భిన్నమవుతుంది. కావున మనం అక్కడికి వెళ్ళాలి. మీ అభిప్రాయం ఏమిటి? అని అడిగారు. హ్జ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ మీరు వారితో ఒప్పందం చేసుకున్నారుకదా! పైగా వారు మీ వంశీయులు. అర్థమేమనగా మీరే మీ వంశీయులను హతమార్చుకుంటారా?. ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మనం మన వంశీయులను హతమార్చడం లేదు. ఒప్పందాన్ని భంగ పర్చిన వారిని మాత్రమే హతమార్చుదాము. ఆ తరువాత హ్జ్రత్ ఉమర్ రజి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. వారు ఇలా అన్నారు. బిస్మిల్లాహ్ నేను ప్రతి రోజు దుఆలు చేస్తున్నాను. ఈ రోజు రావాలని. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించడం కోసం అవిశ్వాసులతో తప్పకుండా పోరాడుతాము. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అబూబకర్ రజి చాలా సున్నితత్వం గలవారు. కాని ఉమర్ కంటే ఎక్కువ సత్యం వారి ద్వారనే కొనసాగుతుంది. ఏర్పాట్లు చేసుకోండి అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగల వారికి అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించు ప్రతి ఒక్కరు రమజాన్ మాసపు ప్రారంభపు రోజులలో మదీనాలో ఏకం కండి అని సమాచారాన్ని పంపించారు. ఆ విధముగా సైన్యం సిద్ధమైనది. కొన్ని వేల మంది సైనికులు ఏకమయ్యారు. ఆ తరువాత హుజూర్ (స) యుద్ధానికి బయలు దేరినారు. " (సేరే రూహానీ, (7) అన్వారుల్ ఉలూమ్, సంపుటి 24, పుట 260-261)

హ్జ్రత్ అబూబకర్ రజి మరియు హ్జ్రత్ ఉమర్ రజిల విశిష్టతలను గూర్చి ఒక కథనములో ఈ విధముగా గలదు. హ్జ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఇల్లియ్యీన్ వారిలో నుండి ఒక వ్యక్తి స్వర్గపు వారిని త్రొంగి చూచును. స్వర్గపు వాసులు వారి ముఖముల వలన ప్రకాశించెదరు. హ్జ్రత్ అబూబకర్ రజి మరియు హ్జ్రత్ ఉమర్ రజిలు కూడ స్వర్గంలో ఉంటారు. వారు ఎంత గొప్పవారో.

(సునన్ అబూదావూద్, కితాబుల్ హురూఫ్ వల్ ఖిరాఅత్ హదీస్ 3987)

అబూ ఉస్మాన్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్అమర్ బిన్ అస్ రజిను జాతు స్సలాసిల్ వైపు వెళ్ళుచున్న సైన్యానికి అధికారిగా నియమించారు. ఆ కాలంలో ప్రయాణ విధానాలను అనుసరించి మదీనా నుండి ఒక రోజు ప్రయాణ దూరంలో ఈ ప్రాంతం ఉన్నది. ఆ ప్రాంతంలో ఖుర్ఆ అనే లోయకు ముందు జుజా తెగకు చెందిన వారి ఒక మంచి నీటి బావి ఉండేది. హ్జ్రత్ అమర్ ఇలా తెలిపారు. నేను ఆ ప్రాంతం నుండి తిరిగి వచ్చిన తరువాత హుజూర్ (స)తో ప్రజలలో అందరి కంటే ఎక్కువ మీకు ఎవరు ఇష్టం? అని అడిగాను. ఆయిషా రజి అని హుజూర్ (స) తెలిపారు. పురుషులలో అందరి కంటే ఎక్కువ మీరు ఎవరు ఇష్టం? అని మరల అడిగాను. అందుకు హుజూర్ (స) ఆయిషా రజి తండ్రి అని తెలిపారు. ఆ తరువాత మరెవరు? అని మరల అడిగాను. అందుకు ఉమర్ అని హుజూర్ (స) తెలిపారు. ఆ తరువాత హుజూర్ (స) మరి కొంత మంది పురుషుల పేర్లను ప్రస్తావించారు.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వతు సలాసిల్.. హదీస్ 4358)(ప్రాంగ్ సీరత్, పుట 152, జవార్ అకాడమి కరాచి 2003)

హ్జ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్ మరియు అన్సారుల్‌లకు చెందిన తమ అనుచరుల వద్దకు వచ్చి కూర్చునేవారు. వారిలో అబూబకర్ రజి మరియు ఉమర్ రజి లు కూడ ఉండేవారు. ఆ అనుచరులలో హ్జ్రత్ అబూబకర్ రజి మరియు హ్జ్రత్ ఉమర్ రజిలు కాకుండా మరెవరు కూడ తమ చూపులను హుజూర్ (స) ముఖము వైపు త్రిప్పే వారు కాదు. ఈ ఇరువురు హుజూర్ (స)ను చూసేవారు. హుజూర్ (స) కూడ ఈ ఇరువురిని చూసి చిరునవ్వు చిందించేవారు.

(సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఫి మా అల్ అబీబకర్ వ ఉమర్ ఇంద న్నిబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం... హదీస్ 3668).

హ్జ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రోజు బయటికి వెళ్ళారు. హుజూర్ (స) మరియు హ్జ్రత్ అబూబకర్ రజి మరియు హ్జ్రత్ ఉమర్ రజి లు మస్జిద్‌లోకి ప్రవేశించారు. వారిలో ఒకరు హుజూర్ (స) కుడివైపుకు ఉండగా మరొకరు హుజూర్ (స)కు ఎడమ వైపు ఉన్నారు. హుజూర్ (స) ఇరువురి చేతులను పట్టుకున్నారు. హుజూర్ (స) ఇలా తెలిపారు. ప్రళయదినమున కూడ మేమే ఈ విధముగానే లేపబడుతాము.

(సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఖౌల లి అబీ బకర్ వ ఉమర్ .... హదీస్ 3669)

అబ్దుల్లాహ్ బిన్ హంతబ్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ అబూబకర్ మరియు హ్జ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హుమాను చూసి ఈ విధముగా అన్నారు. వీరు రెండు కన్నులు, చెవులులాంటి వారు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్...... హదీస్ 3671)

హ్జ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు. హ్జ్రత్ ఉమర్ రజి హ్జ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఓ గొప్ప వ్యక్తి! అందుకు హ్జ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా అన్నారు. ఒకవేళ నీవు ఇలా పిలుస్తున్నచో వినుము!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. ఉమర్ కంటే ఉత్తముమైన ఏ వ్యక్తి పైన సూర్యుడు ఉదయించలేదు. (సునన్ తిర్మిజి కితాబుల్ మనాకిబ్, బాబ్ అన అవ్వలు మిన్ ....... ఉమర్ హదీస్ 3684).

హ్జ్రత్ఇబ్నే ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. భూమి పగిలినప్పుడు నేను అందరి కంటే ముందుగా బయటికి వస్తాను. ఆ తరువాత అబూబకర్, ఆ తరువాత ఉమర్ రజియల్లాహ్ అన్‌హుమాలు వస్తారు. ఆ తరువాత బఖీ వారి వద్దకు వస్తాను. వారు కూడ నాతోపాటు లేపబడుతారు. ఆ తరువాత మక్కా వారి కోసం ఎదురుచూస్తుంటాను.

అలా హరమైన్ మధ్యలో నుండి లేపబడుతారు.

(సునన్ తిర్మిజి కితాబుల్ మనాకిబ్, బాబ్ అన అవ్వలు మిన్ ....... ఉమర్ హదీస్ 3692).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీ వద్దకు స్వర్గవాసులలో నుండి ఒక వ్యక్తి వస్తున్నాడు. చూడగా హజ్రత్ అబూబకర్ రజి వచ్చారు. మరల హుజూర్ (స) మీ వద్దకు స్వర్గపు వాసులలో నుండి మరొక వ్యక్తి వస్తున్నాడు అని తెలిపారు. చూడగా హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు వచ్చారు. (సునన్ తిర్మిజి కితాబుల్ మనాకిబ్, బాబ్ అన అవ్వలు మిన్ ....... ఉమర్ హదీస్ 3694).

హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను గూర్చి ఇలా అన్నారు. వీరు ఇరువురు స్వర్గపు వాసులలో ప్రవక్తలకు, సందేశహరులకు కాకుండా ఇతర మొదటి తరానికి, చివరి తరాల వారికి నాయకులు. (సునన్ తిర్మిజి కితాబుల్ మనాకిబ్, బాబ్ అన అవ్వలు మిన్ ....... ఉమర్ హదీస్ 3664).

హజ్రత్ హుజైఫా రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నా తరువాత ఆ ఇరువురు అబూబకర్ మరియు ఉమర్‌లను అనుసరించండి. (సునన్ తిర్మిజి కితాబుల్ మనాకిబ్, బాబ్ అన అవ్వలు మిన్ ....... ఉమర్ హదీస్ 3662).

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రతి ప్రవక్తకు ఆకాశ వాసులలో నుండి ఇద్దరు మంత్రులు ఉంటారు. భూమండల వాసులలో ఇద్దరు మంత్రులు ఉంటారు. ఆకాశ వాసులలో నా ఇద్దరు మంత్రులు జిబ్రాయీల్, మీకాయీల్‌లు. భూమండలపు వాసులలో నా ఇద్దరు మంత్రులు అబూబకర్ మరియు ఉమర్‌లు.

(సునన్ తిర్మిజి కితాబుల్ మనాకిబ్, బాబ్ అన అవ్వలు మిన్ ....... ఉమర్ హదీస్ 3680).

హజ్రత్ హుజైఫా రజి ఇలా ఉల్లేఖించారు. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో కూర్చొని ఉన్నాము. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీ మధ్యలో నేను ఎప్పటి వరకు ఉంటానో నాకు తెలియదు. కావున నా తరువాత వారి ఇద్దరిని మీరు అనుసరించండి. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిల వైపు సైగ చేశారు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, జబాబ్ ఫి మనాకిబ్ అబీబకర్ వ ఉమర్ అలైహిమా, హదీస్ 3663)

హజ్రత్ అబూబకర్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రోజు మీలో ఎవరైన ఏదైన కలను చూశారా? అని అడిగారు. ఒకవ్యక్తి నేను చూశాను అని సమాధానం ఇచ్చాడు. చూడడానికి ఒక త్రాసు వలే ఉన్నది. ఆకాశం నుండి దిగుచున్నది. అందులో ముందుగా మిమ్ములను హజ్రత్ అబూబకర్ రజిను తూకం వేశారు. మీరు హజ్రత్ అబూబకర్ రజి కంటే బరువుగా ఉన్నారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను తూకం వేశారు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి బరువుగా ఉన్నారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ ఉస్మాన్ రజిలను తూకం వేశారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి బరువుగా ఉన్నారు. ఆ తరువాత ఆ త్రాసు పైకి తీసుకోబడింది. కథకుడు మరల ఇలా తెలిపారు. ఆ సమయంలో హుజూర్ (స) ముఖములో అయిష్టత చిహ్నాలను చూశాము.

మరొక కథనములో ఈ విధముగా ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ కలను విన్న తరువాత ఇది ప్రవక్తుత్వ ఖిలాఫత్ పరంపర అని , దీని తరువాత అల్లాహ్ తాలా కోరిన వారికి రాజరికాన్ని అనుగ్రహించునని తెలిపారు.

(సునన్ అబూదావూద్, కితాబు సున్నత్, బాబ్ ఫిల్ ఖులఫా హదీస్ 4634-4635)(అనిల్ మఅబూద్ షరఅ సునన్ అబూ దావూద్, భాగం 12, పుట 387, 388, కితాబు స్సన, బాబ్ ఫిల్ ఖులాఫా, ప్రచురణ అల్ మక్తబతుస్సలఫియ్యా మదీనా 1969).

అబ్దే ఖైర్ ఇలా తెలిపారు. హజ్రత్ అలీ రజి మెంబర్‌పై నిలబడి ఇలా ప్రసంగించారు. ఓ ప్రజలారా! దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మానవులందరితో ఉత్తముడైన వ్యక్తిని గూర్చి చెప్పకూడదా? అని అడిగారు. అందుకు ఎందుకు చెప్పకూడదు అని అన్నారు. హజ్రత్ అలీ రజి ఇలా అన్నారు. అబూబకర్ రజి. ఆ తరువాత కొంత సమయం మౌనంగా ఉండి ఇలా అన్నారు. ఓ ప్రజలారా! హజ్రత్ అబూబకర్ రజి తరువాత ఉత్తముడైన మానవుని గూర్చి మీకు తెల్పుచున్నాను. అతడు ఉమర్ రజి. (హులయతుల్ అవ్‌లియాఅ ఇమామ్ అస్‌ఫాని, సంపుటి 7, పుట 205, హదీస్ 10323, మక్తబ ఈమాన్ మన్సూర 2007)

అబూజుఫా ఇలా తెలిపారు: నేను హజ్రత్ అలీ రజి తెల్పుచుండగా విన్నాను. ఈ సమాజంలో దైవ ప్రవక్త తరువాత ఉత్తములు అబూబకర్ మరియు ఉమర్‌లు.

(హుల్‌యతుల్ అవ్‌లియాఅ ఇమామ్ అస్‌ఫాని, సంపుటి 7, పుట 205, హదీస్ 10325, మక్తబ ఈమాన్ మన్సూర 2007)

ఈ ప్రస్తావన కొనసాగుతుంది. ఇక ముందు కూడ ప్రస్తావించబడును. మరి కొంత కాలం హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావన కొనసాగుతుంది.

ఈ రోజు నమాజ్ తరువాత నేను కొన్ని జనాజ నమాజ్‌లను చదివిస్తాను. వారిని గూర్చి మీముందు ప్రస్తావించుతాను. మొదటి ప్రస్తావన కామ్రాన్ అహ్మద్ గారిది వీరు అమరులు. వీరి తండ్రి పేరు నసీర్ అహ్మద్ గారు. పేషావర్‌కు చెందినవారు. నవంబర్ 9వ తేదిన వ్యతిరేకులు వారి కార్యాలయంలో కాల్పులు జరిపి వారిని అమరుడిని చేశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇ లైహి రాజిఊన్. అమరుడి వయస్సు 40 సంవత్సరాలు. పేషావర్‌లో షఫీఖు ర్రహ్మాన్ అనబడే ఒక అహ్మదీయ మిత్రుని కంపెనిలో అకౌంటెంట్‌గా పని చేస్తున్నారు. ఒక వ్యక్తి ఆయుధంతో కార్యాలయంలోకి వచ్చాడు. వచ్చిరాగానే కాల్పులు జరిపాడు. వారికి నాలుగు బుల్లెట్లు తగిలాయి. వెంటనే వారు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. సంఘటన తరువాత హంతకుడు పారిపోయాడు. అమరుని కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తండ్రి నసీర్ అహ్మద్ గారి తాతాగారైన హజ్రత్ నబీ భక్ష్ గారి ద్వారా వచ్చింది.నబీ భక్ష్ గారి తండ్రి ఫతహ్ బీని బాంగ్గా గారు. ఈ బాంగ్గా ఖాదియాన్‌కు సమీపంలో ఉన్నది. వారు 1902లో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభప్రదమైన హస్తముపై బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. అమరుడు కొంత కాలం క్రితం ఒక దుకాణంను కిరాయికి తీసుకొని అందులో ఒక కార్యాలయమును తన సోదరుడితో కలిసి ఏర్పాటు చేశాడు. వీరు అహ్మదీయులైనందున ఆ దుకాణపు యజమాని వారికి ఒక నోటీస్‌ను పంపించి ఖాళి చేయించాడు. ఆ తరువాత ఆ వీధికి ఖతమ్మే నభువ్వత్ వీధిగా నామకరణం చేశారు. సమీపంలో మరోక దుకణంను కిరాయికి తీసుకోగా, వ్యతిరేకులు ర్యాలీలు నిర్వహించి ఆ దుకాణంను కూడ ఖాళి చేయించారు. వారి ఇంటికి సమీపంలో అక్టోబర్ మాసంలో వ్యతిరేకులు చాలా పెద్ద జల్సాను నిర్వహించారు. జమాఅత్ కు వ్యతిరేకముగా రెచ్చగొట్టు వ్యాక్యలను చేశారు. ఆ ప్రాంతంలో అంత పెద్ద జల్సాను వారు ఎన్నడు చూడలేదని వారు వ్రాసారు. ఆ ప్రాంతంలో తీవ్ర విద్వేష భావాలను రెచ్చగొట్టారు. ఈ అమరుడు చాలా కాలం నుండి ఒక ప్రైవేట్‌కంపెనికి చెందిన అకౌంట్ వ్యవహారాలను చూస్తున్నారు. వ్యతిరేకత వలన అక్కడ వారు ఆ పనిని వదిలి వేశారు. అందుకు ఆయా కంపెనీ వారు మీ వ్యక్తిత్వం, న్యాయబద్ధత ఎంత గొప్పగా ఉన్నాయనగా మేము నిన్ను వదిలి పెట్టము. మీరు ప్రతి రోజు కొంత సమయమైన కార్యాలయానికి రండి అని ఆహ్వానించారు. వారి మరణం గూర్చి తెలియగా వారు కూడ చాలా ఆవేదనకు గురైనారు. అమరుడు అనేక సుగుణాలను కల్గియున్నాడు. వారి తండ్రి గారు ఇలా తెలిపారు. ఒక రాత్రి చాలా ఆలస్యముగా ఇంటికి వచ్చాడు. ఇంత ఆలస్యముగా ఇంటికి రావడానికి గల కారణం ఏమిటి? అని నేను అడుగగా, ఫలాన అహ్మదియ్య వ్యతిరేకుని ఒక విధముగా చెప్పదలచినచో శత్రువు కుటుంబానికి చెందిన ఒక మహిళకు రక్తం అవసరం వచ్చింది. అందుకే రక్తాన్ని ఇచ్చి వస్తున్నాను, వారు ఆర్థిక పరంగా చాలా పేదవారు. నిస్సహాయులు. వారి వ్యవహారం వారిది, మన వ్యవహారం మనది అని సమాధానం ఇచ్చాడు.

ఎల్లప్పుడు సేవా కార్యక్రమాలలో ముందుండే వారు. జమాఅత్ సేవలకు మరియు డ్యూటీలకు అందరి కంటే ముందుండేవారు. ప్రమాద ప్రాంతంలోనే ఎక్కువగా డ్యూటి చేసేవారు. వలస వెళ్ళమని ఆదేశించినచో ఒకవేళ మనం ఇక్కడి నుండి వెళ్ళినచో పేద అహ్మదీయుల సమస్యలు ఇంకా పెరిగిపోతుంటాయి అని సమాధానం ఇచ్చేవారు. చందాల చెల్లింపు విషయంలో వారు ప్రత్యేకతను కల్గి ఉండేవారు. చందాలను గూర్చి ప్రకటించిన వెంటనే ఎల్లప్పుడు ప్రథమ సమయంలోనే చందాను చెల్లించేవారు. 12, 13 సంవత్సరాల వయస్సులో ఒకసారి ముబాహిలా

పత్రమును పంచెపెట్టుచుండగా పోలీస్‌లు వారిని పట్టుకొని బంధించారు. మరుసటి రోజు వారిని విడిపించారు. మరల ఇలా తెలిపారు. కాల్పుల ఘటనకు రెండు రోజుల ముందు వారు ఒక స్వప్నాన్ని చూశారు. ఒక వృద్ధ మహిళ వారి ఇంటిని శుభ్రం చేస్తున్నది. ఖలీఫతుల్ రాబేహ్ వస్తున్నారని తెల్పినది. కొద్ది సమయం తరువాతయే హుజూర్ రహ్మహుల్లాహ్ తాలా వచ్చారు. మృతుని చెతిని పట్టుకున్నారు. ఎంతో ప్రేమగా ఇలా అన్నారు. మనం కలసి ఉందాం. నీవు నాతో కలసి ఉండాలి అని అన్నారు. దైవానుగ్రహం వలన వసియ్యత్ చేశారు. సున్నిత మనస్థత్వం గలవారు. అందరి ప్రేమాభిమానలను పొందువారు. మంచి స్వభావం గలవారు. పేద ప్రజల పట్ల సానుభూతి గలవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలు గలవారు. వారి జ్ఞాపకార్థం వారి తండ్రి నసీర్ అహ్మద్ గారు. తల్లి మరియు భార్య, 13, 11, 8 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఉన్నారు. అల్లాహ్ తాలా ఆ పిల్లలందరిని కాపాడును గాకా!. అందరికి ధైర్యాన్ని ప్రసాదించుగాకా!. వారిని కూడ క్షమించుగాకా!, ఉన్నత స్థాయిని అందించుగాకా!, వారి తల్లిగారు అనారోగ్యంతో ఉన్నది. వారి కొరకు కూడ దుఆలు చేయండి. క్యాన్సర్ వ్యాధి. అల్లాహ్ అనుగ్రహించుగాకా!.

రెండవ ప్రస్తావన డాక్టర్ మిర్జా నుబైర్ అహ్మద్ మరియు వారి శ్రీమతి ఆయిషా అంబర్ సయ్యద్ గారిది. అమెరికాలోని మిల్వాకిలో ఒక దుర్ఘటనలో వీరు ఇరువురు మృతి చెందారు. డాక్టర్ మిర్జా నుబైర్ అహ్మద్ గారి వయస్సు 35 సంవత్సరాలు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుని ముత్తాత హజ్రత్ డిప్టి మియాం ముహమ్మద్ షరీఫ్‌గారు. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. మృతుని బావమ్మ మాస్టర్ అబ్దుర్రహ్మాన్ రజియల్లాహు అన్హు గారి కుమార్తే. మృతుని ముత్తాత (అమ్మ గారి తాతా) కూడ అనుచరులే. వీరి వంశంలో చాలా మంది అనుచరులు ఉన్నారు. 2012లో వీరు అమెరికాకు వలస వెళ్ళారు. 17 సంవత్సరాల వయస్సులో వీరికి వసియ్యత్ చేయు భాగ్యము లభించినది. ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యగా కూడ సేవలందించు భాగ్యమును పొందారు. మరల ఇలా తెలిపారు: మృతుడు మిల్వా ప్రాంతంలో మస్జిద్ కొరకు ఒక నూతన భవనాన్ని కొనుగోలు చేయడం కోసం ప్రాంతీయ జమాఅత్ సభ్యులలో విరాళం ఇచ్చిన అధికులలో ఒకరు. వారి జ్ఞాపకార్థం వారి తండ్రి మిర్జా నసీర్ అహ్మద్ గారు, ప్రస్తుతం వీరు సెక్రటరి ఉమూరే ఆమా ఇస్లామాబాద్‌గా బాధ్యతలు చేపట్టుచున్నారు. వారి తల్లి గారు ఇస్లామాబాద్ ప్రాంతీయ లజ్నా సదర్‌గా బాధ్యతలు చేపట్టుచున్నారు. నాదియా అనే ఒక చెల్లెలు, ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. వారి శ్రీమతి ఆయిషా అంబర్ కూడ వారితో కలిసి ప్రయాణిస్తున్నారు. కావున వారు కూడ మృతి చెందారు. వీరు సయ్యద్ సజ్జాద్ అహ్మద్ షా జపాన్ గారి కుమార్తే. మరియు జపాన్‌లో ముబల్లిఘ్‌గా బాధ్యతలు చేపట్టుచున్న సయ్యద్ ఇబ్రాహీం గారి చెళ్ళెలు. వీరి వంశంలో అహ్మదియ్యత్ సయ్యద్ అబ్దుర్రహ్మాన్ షా ఫగ్గా గారి ద్వారా వ్యాపించినది. 1930లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు గారి చేతులపై బైఅత్ చేసి వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ ఆయిషా అంబర్ గారు కూడ తన భర్తతో ఉండడం వలన ఆ దుర్ఘటణలోనే మృతి చెందారు. మృతురాలు ఎం.టి.ఏ ఇంటర్‌నేష్నల్ టీంలో చాలా నేర్పు కల్గిన సభ్యురాలు. నా జుమా ప్రసంగాలను జపాని భాషలో ప్రత్యక్షముగా అనువాదించేవారు. జపాన్ భాషలో సబ్ టైటింగ్ కూడ చేసేవారు. వారి జ్ఞాపకార్థం మృతిరాలి తండ్రి సయ్యద్ సజ్జాద్ అహ్మద్ గారు, తల్లి సయ్యద్ దుర్రే సమీన్ సయ్యద్‌గారు ఉన్నారు. ముగ్గురు సోదరులు, ఒక సోదరి కూడ ఉన్నారు. జపాన్‌లో ముబల్లిఘ్‌గా సేవలందిస్తున్న వారి సోదరుడు ఇబ్రాహీం గారు ఇలా తెల్పుచున్నారు. జమాఅత్ సేవలలో నాకు ఎల్లప్పుడు సహకరించేది. లెక్చర్ లాహొర్, హమార ఖుదా పుస్తకాలను జపాని భాషలో అనువాదించు క్రమంలో నాకు సహాయం చేశారు. వారి అనువాదంను చూసి నేను చాలా ఆశ్చర్యపోయేవాడిని. ఫార్మసి చదివినా కూడ ఇంత గొప్పగా ఎలా అనువాదం చేసేదో అర్థం కాకపోయేది. వారి పెద్ద సోదరి ఫాతిమా గారు ఇలా తెలిపారు. వారి డైరి అనుకోకుండా నాకు దొరికింది. ప్రతి పుట రెండు శీర్షకలతో ఉన్నది. ఒకటి నా ప్రాపంచిక జీవితం, రెండవది నా ఆధ్యాత్మిక జీవితం. ప్రాపంచిక పుటలలో రోజువారి దినచర్యలు, పనులు మరియు ప్రాపంచిక లక్ష్యాలను గూర్చి గలవు. ఆధ్యాత్మిక పుటలలో ఆధ్యాత్మిక అంశాలను గూర్చి గలవు. జమాఅత్ నోట్స్, జమాఅత్ సేవలను గూర్చిన వివరాలు గలవు. ప్రతి పుటను ఎంతో అందముగా ఆలోచించి , అర్థవంతముగా వ్రాసారు. ఖలీఫా గారి ప్రతి పదాలను చాలా శ్రద్ధతో వినడం. వాటికి అనుగుణముగా ఆచరించడం. తమ సోదర సోదరీమణులకు కూడ ఆచరించమని తెల్పడం ప్రత్యేకతను సంతరించుకున్నాయి. జపానీ మిత్రురాళ్ళకు కూడ ఎంతో వివేకంతో ఇస్లాం సందేశాన్ని అందించేవారు. అల్లాహ్ తాలా ఇరువురిని కరుణించుగాకా! మన్నించుగాకా!. వారి స్థాయిని పెంచును గాకా!.

తదుపరి ప్రస్తావన చౌద్రీ నసీర్ అహ్మద్ గారిది. వీరు కరాచీలో కలఫటన్ జమాఅత్‌లో సెక్రటరి మాల్‌గా సేవలందిస్తున్నారు. వీరు రబ్వాకు చెందిన చౌద్రీ నజీర్ అహ్మద్ గారి కుమారులు. 69 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృత్యు సమయంలో వీరు తన శ్రీమతికి మరియు తోడల్లుడికి ఫజర్ నమాజ్‌లో ఇమామత్ చేస్తున్నారు. రెండవ రకాత్ సజ్దాలో ఉండగా అకస్మత్తుగా గుండెపోటు రావడంతో అల్లాహ్ తాలా సన్నిధికి చేరుకున్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్‌చేశారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నమాజ్ చదువుచుండగా వచ్చే మరణంను ఎంతో గొప్ప మరణంగా పేర్కొన్నారు. (ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 542)

చౌద్రీ నజీర్ హుస్సేన్ గారి తండ్రి గారు కూడ వారి పదవి విరమణ తరువాత 25 సంవత్సరాల వరకు జమాఅత్‌కు సేవలందించారు. నాయబ్ నాజిర్ జిరాఅత్, వకీలు జ్జిరాఅత్ గా కూడ సేవలందించారు. వారి చిన్న తమ్ముడు చౌద్రీ నయీం అహ్మద్ గారు కూడ అంజుమన్‌లో ఖజాన అధికారిగా సేవలందిస్తున్నారు. వీరి జ్ఞాపకార్థం వీరి శ్రీమతి నుస్రత్ గారు ఉన్నారు. వీరికి సంతానం లేదు. 1972లో కరాచికి వలస వెళ్ళారు. అక్కడే వ్యాపారం చేసుకునేవారు. అనేక విధాలుగా జమాఅత్‌కు సేవలందించు భాగ్యమును పొందారు. అసాధారణమైన సేవలందించు భాగ్యమును పొందారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా! కరుణించుగాకా!.

ప్రస్తావించబడు మృతురాలు చౌద్రీ నబీ భక్ష్ గారి శ్రీమతి సర్దార్ బీబీ గారు. వీరు దారుల్ రహ్మత్ పశ్చిమ రబ్వాకు చెందిన వారు. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు గుర్దాస్ పూర్ జిల్లాలోని పఠాన్ కోట్‌కు చెందినవారు. ప్రస్థానం చేసి పాకిస్తాన్‌కు వచ్చారు. ముందుగా సియాల్కోట్ ఆ తరువాత సింద్‌లో ఉన్నారు. తల్లి దండ్రులు, బంధువులందరు షియ్యా తెగకు చెందినవారు. 1949లో వీరు తమ కుటుంబంతో కలసి అహ్మదియ్యత్‌ను స్వీకరించినప్పుడు వీరి తండ్రి మీ కటుంబీకులందరు అవిశ్వాసులైనారు, కావున నీవు తిరిగి వచ్చేయి అని అన్నారు. తన కుటుంబంతో కాదు, అత్తగారి కుటుంబంతో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. తన కుటుంబీకులు బైఅత్ చేయలేదు. వారు ఇలా అన్నారు. నీ భర్త అవిశ్వాసుదైనాడు. కావున నీవు అతనిని వదిలి వచ్చేయి. అప్పుడు వారు తన తల్లిదండ్రులకు, కుటుంబీకులకు ఇప్పుడే నేను సరైన ముసల్మానురాలినైనాను. మీ వద్ద కేవలం నేను ఫజర్ నమాజ్‌ను చదివేదానిని. ఇప్పుడు నేను కేవలం ఐదు పూటల నమాజ్‌లనే గాకుండా తహజ్జుద్‌ను కూడ క్రమం తప్పకుండా చదువుచున్నాను, అందుకే నేను తిరిగి రాను అని సమాధానం ఇచ్చింది. 14 సంవత్సరాల తరువాత తన తల్లిదండ్రులను కలవడానికి వెళ్ళింది. అప్పుడు కూడ వారి తల్లిదండ్రులు ఆయిష్టముగానే కలిసారు. ఇంతకాలం తరువాత కూడ వారి మనస్సులు మెత్తబడలేదు. ఎన్నడు కూడ తన కుమార్తెను కలవడానికి రాలేదు. మృతురాలు జమాఅత్ పట్ల స్వచ్ఛమైన అభిమానంనుకల్గియున్నారు. ఖిలాఫత్ కోసం అంకిత స్వభావంను కల్గియున్నారు. పేదల పెన్నిది. పుణ్యాత్మురాలు. స్వచ్ఛమైన అహ్మదీయురాలఖు. వసియ్యత్ వ్యవస్థలో భాగస్వాములు. వారి జ్ఞాపకార్థం ముగ్గురు కుమారులు నలుగురు కుమార్తేలు ఉన్నారు. పెద్ద కుమారుడు నుస్రత్ జహాం స్కీం ప్రకారం 5 సంవత్సరాల వరకు సెరలేవన్‌లో సేవలందించారు. చిన్న కుమారుడు అబ్దుల్ ఖాలిఖ్ నయ్యర్ గారు మురబ్బి సిల్‌సిలా. ప్రస్తుతం కెమెరోన్‌లో సేవలందిస్తున్నారు. అక్కడ మిష్నరి ఇంచార్జ్ కూడ. అధ్యక్షులు కూడ. ధార్మిక సేవలో ప్రస్తుతం నిమగ్నమై ఉన్నారు. ఈ కారణం చేత తల్లి జనాజ నమాజ్‌లో కూడ పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా అందరికి సహనంను అందించుగాకా! ధైర్యాన్ని ప్రసాదించుగాకా!. స్థాయిని పెంచుగాకా! (ఆమీన్).

# జుమా ప్రసంగము

అనుచరుల ప్రారంభజీవితం, వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత వారిలో ఏర్పడిన విప్లవాత్మక స్థితులను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు హజ్రత్ ఉమర్ రజి కు చెందిన ఒక ఉదాహరణను ఇచ్చారు. ఈ ఉదాహరణను నేను ఇంతకు ముందే తెలిపాను. కాని ఇక్కడ కూడ ఈ ప్రస్తావనలో భాగంగా తెలుపుదును.

మొదటి స్థితి నుండి వారు అభివృద్ధిని సాధించారు. మరల ఈ అనుచరులే గతంలో మద్యపానంను సేవించేవారు. పరస్పరం తగాద పడేవారు." ఇతర అనుచరులను గూర్చి ప్రస్తావించు తున్నారు. " ఇతర అనేక రకాలైన బలహీనతలు వారిలో ఉండేవి. కాని ఎప్పుడైతే వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించారో, ధర్మం కొరకు ధైర్యంతో ముందుకు వచ్చారో, కేవలం వారు ఒక్కరే ఉన్నత స్థాయిని చేరుకోకుండా ఇతరులను కూడ ఉన్నత స్థాయికి చేరుటకు కారకులైనారు.

వారు జన్మతః అనుచరులు కాదు. సాధారణ ప్రజలవలే వీరు కూడ ఉండేవారు. కాని వారు ఆచరించి చూపారు. ధైర్యాన్ని ప్రదర్శించారు. కావున నేడు కూడ మనం ఈ విధముగా నడుచుకున్నచో మనం కూడ అనుచరులు కాగలము.

ఉమర్ మరియు ఫలాన మహిళ మధ్య కుదుర్చుకుంటున్న ఒప్పందం ఇది. నేను ఖలీఫాగా నియమించబడిన నాటి నుండి నేటి వరకు ఆ మహిళకు జరిగిన అన్యాయాన్ని 25 దీనారులకు ఆ మహిళ నుండి కొనుగోలు చేశాను. ఒకవేళ ఆ మహిళ ప్రళయ దినమున అల్లాహ్ ముందు నిలబడి దావా చేసినచో నాకు అట్టి దావాకు ఎలాంటి సంబంధం ఉండదు. అలీ బిన్ అబూ తాలిబ్ మరియు అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజిలు సాక్షి సంతకాలు చేశారు.

ఆ ఒప్పందాన్ని హజ్రత్ అలీ రజికు అప్పగిస్తూ ఇలా అన్నారు. ఒకవేళ నేను నీ కంటే ముందుగా ఈ ప్రపంచం నుండి వెళ్ళినచో ఈ ఒప్పందాన్ని నాతో పాటు సమాధి చేయగలరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ ఘటనను ఇలా తెలిపారు: అనుచరుల ద్వారా కూడ చాలా అద్భుతాలు వెలువడ్డాయి.

ఓ అల్లాహ్! వైభవంతుడా! నిశ్చయముగా మేము నిన్ను క్షమాపణాలు కోరుచున్నాము. వర్షం కోసం అభ్యర్థిస్తున్నాను. వారు ఇంకా దుఆ చేస్తునే ఉన్నారు. ఆ ప్రాంతం నుండి ఇంకా లేచి నిలబడలేదు. వర్షం కురవడం మొదలైనది.

కథకుడు మరల ఇలా తెలిపారు. మా గ్రామీణ ప్రాంత ప్రజలు హజ్రత్ ఉమర్ రజి వద్దకు వచ్చి ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీరుల్ మోమినీన్! ఫలాన ఫలాన రోజు మేము ఎడారులలో ఉన్నాము. మేఘాలు మమ్ము కమ్ముకున్నాయి. వాటిలో నుండి ఒక శబ్దాన్ని మేము విన్నాము. ఓ అబూ హఫ్స్! వర్షం ద్వారా నీకు సహాయం వచ్చింది. ఓ అబూ హఫ్స్! వర్షం ద్వారా నీకు సహాయం వచ్చింది.

ఇది వారిమనస్సులో ఉన్నటు వంటి భయం, దైవభీతి. మొత్తానికి ఇంకా కొన్ని అంశాలు గలవు వాటిని ఇక ముందు ప్రస్తావించెదను. ఇన్షా అల్లాహ్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 19 నవంబర్ 2021, (19 నభువ్వత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అనుచరుల ప్రారంభజీవితం, వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత వారిలో ఏర్పడిన విప్లవాత్మక స్థితులను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు హజ్రత్ ఉమర్ రజి కు చెందిన ఒక ఉదాహరణను ఇచ్చారు. ఈ ఉదాహరణను నేను ఇంతకు ముందే తెలిపాను. కాని ఇక్కడ కూడ ఈ ప్రస్తావనలో భాగంగా తెలుపుదును. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: అనుచరులు ఏ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులుగా మారినారు, ఏ విధముగా గొప్ప గొప్ప స్థాయిలను పొందారో చూడండి. ఏదో విధముగా ప్రయత్నించారో చూడండి. వాస్తవానికి వారు సాధారణ ప్రజలే, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణశత్రువులు. హుజూర్ (స)ను దూషించేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత రెండవ ఖలీఫాగా ఎన్నుకోబడిన హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు ప్రారంభంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువే. హుజూర్ (స)ను హతమార్చుటకు ఇంట్లో నుండి బయటికి వచ్చినవారే. మార్గ మధ్యలో ఒక వ్యక్తి కలిసి ఎక్కడి వెళుచున్నావు? అని అడిగాడు. అందుకు ఉమర్ రజి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చుటకు అని సమాధానం ఇచ్చాడు. అందుకు ఆ వ్యక్తి మరల ముందు నీ సోదరి మరియు బావను హతమార్చుము, వారు ఇస్లాంను స్వీకరించారు, ఆ తరువాత ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చుదువు అని అన్నాడు. ఈ విషయం విన్ని కోపంతో రగులుతూ తమ సోదరి ఇంటికి చేరుకున్నాడు. ముందుకు వెళ్ళి చూడగా తలుపులు మూసి ఉన్నాయి. ఒక వ్యక్తి పవిత్ర ఖుర్‌ఆన్‌ను వినిపిస్తున్నాడు. వారి సోదరి మరియు బావ వింటున్నారు. అప్పటి వరకు పరదా ఆదేశం అవతరించలేదు. " అందుకే ఆ అనుచరుడు ఇంటిలోపల కూర్చున్నాడు. " హజ్రత్ ఉమర్ రజి తలుపు కొట్టాడు. తలుపులు తెరువని అన్నాడు. వారి పిలుపు విని లోపల ఉన్నవారికి చంపివేస్తాడని భయం పట్టుకున్నది. అందుకే వారు తలుపులు తెరువలేదు. హజ్రత్ ఉమర్ రజి ఒకవేళ మీరు తలుపులు తెరువనిచో నేనే తలుపులను బద్దలు కొట్టుకొని వస్తాను అని అన్నాడు. అప్పుడు వారు ఖుర్‌ఆన్ కరీంను వినిపించే వ్యక్తిని దాచి పెట్టారు. బావ కూడ దాచుకున్నాడు. కేవలం వారి సోదరి మాత్రమే ముందుకు వచ్చితలుపులు తెరిచింది. హజ్రత్ ఉమర్ రజి ఇంట్లో ఏమి చేస్తున్నారు?, మీకు ఏదో వినిపిస్తున్న వ్యక్తి ఎవరో చెప్పండి? అని అడిగాడు. వారి సోదరి భయంతో మాటనుదాట వేయుటకు ప్రయత్నించినది. హజ్రత్ ఉమర్ రజి వెంటనే మీరు చదువుచున్న దానిని నాకు కూడవినిపించండి అని అన్నాడు. వారి సోదరి ఇలా అన్నది: మీరు దానిని అవమాన పరుస్తారు. కావున మా ప్రాణాలు పోయిన సరే మేము వినిపించము అని సమాధానం ఇచ్చింది. అప్పుడు ఉమర్ లేదు లేదు నేను అవమాన పర్చను అని వాగ్దానం చేస్తున్నాను అని తెలిపాడు. " అనగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను అవమానించను అని అన్నాడు. " అప్పుడు వారి సోదరిఖుర్‌ఆన్ కరీంను చదివి వినిపించింది. వినడంతోనే హజ్రత్ ఉమర్ రజి ఏడ్చినాడు. వడి వడిగా నడుస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నారు. ఖడ్గం చేతిలో ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమర్ ను చూసి ఉమర్ ఎప్పటి వరకు ఇలా వెంబడిస్తావు? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ ఏడ్చినాడు. ఆపై ఇలా అన్నాడు. మిమ్ములను చంపడానికి వచ్చాను. కాని నేను బలైపోతున్నాను అని అన్నాడు.

మొత్తానికి సారంశమేమనగా, ఈ విషయం పూర్తి వివరణాత్మకముగా గతంలో వినిపించడం జరిగింది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " మొదటి స్థితి నుండి వారు అభివృద్ధిని సాధించారు. మరల ఈ అనుచరులే గతంలో మద్యపానంను సేవించేవారు. పరస్పరం తగాద పడేవారు." ఇతర అనుచరులను గూర్చి ప్రస్తావించు తున్నారు. " ఇతర అనేక రకాలైన బలహీనతలు వారిలో ఉండేవి. కాని ఎప్పుడైతే వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించారో, ధర్మం కొరకు ధైర్యంతో ముందుకు వచ్చారో, కేవలం వారు ఒక్కరే ఉన్నత స్థాయిని చేరుకోకుండా ఇతరులను కూడ ఉన్నత స్థాయికి చేరుటకు

కారకులైనారు. వారు జన్మతా: అనుచరులు కాదు. సాధారణ ప్రజలవలే వీరు కూడ ఉండేవారు. కాని వారు ఆచరించి చూపారు. ధైర్యాన్ని ప్రదర్శించారు. కావున నేడు కూడ మనం ఈ విధముగా నడుచుకున్నచో మనం కూడ అనుచరులు కాగలము." (ఔరతోఁ క దీన్ సే వాఖిఫియత్ హోనా జరూరీ హై, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 4, పుట 38-39)

హ్రజత్ ఉమర్ రజియొక్క దైవభీతి ఏ విధముగా ఉండేది?. ఈ అంశంను గూర్చిన కథనాలు ఇలా గలవు. హ్రజత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఒకవేళ ఫరాత్ నది తీరాన ఒక మేక కూడ ఏలాంటి కారణం లేకుండా మృతి చెందినచో దానిని గూర్చిఅల్లాహ్ తాలా ప్రళయ దినమున నన్ను ప్రశ్నించును అనే భయం నాలో ఉన్నది. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఇబ్నుల్ జోజి, పుట 140, ప్రచురణ అల్ మిస్రియతుల్ అజ్‌హర్)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హ్రజత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఒకవేళ ఫరాత్ నది తీరాన ఒక ఒంటె నిర్ధాక్ష్యముగా మరణించినను దానిని గూర్చి అల్లాహ్ ప్రశ్నించును అనే భయం నాలో ఉన్నది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 232, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా తెలిపారు: ఒకరోజు నేను హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కలసి బయటికి వెళ్ళాము. అలా వారు ఒక తోటలోకి వెళ్ళారు. నా మరియు వారి మధ్యలో ఒక గోడ అడ్డుగా ఉన్నది. వారు రజి తోటలోపల ఉన్నారు. ఆ సమయంలో వారు ఇలా అంటూ ఉండగా నేను విన్నాను. వావా ఓ ఖత్తాబ్ కుమారుడా!. నీవు అమీరుల్ మోమినీన్‌వు. అల్లాహ్ ప్రమాణం!. నీవు తప్పకుండా అల్లాహ్‌కు భయపడుము. లేనిచో నీవు తప్పకుండా శిక్షించబడుదువు. ( మోత ఇమాం మాలిక్, కితాబుల్ కలామ్ వల్ అయినతు వత్తఖా బాబ్ మా జాఅ ఫిత్తఖా, పుట 601, కథనము సంఖ్య 1867, మక్తబ దారుల్ ఫికర్ బెహ్‌రూత్)

హ్రజత్ ఉమర్ రజి వంగరంపై ఈ పదాలు లిఖించబడి ఉన్నాయి. కఫా బిల్ మౌతి వాఇజన్ యా ఉమరు అనగా ఓ ఉమర్! వాయిజ్ కావడానికి మరణం ఒక్కటి చాలును. (అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతుస్సహాబ బెహ్‌రూత్, సంపుటి 3, పుట 236, బాబ్ హర్ఫుల్ అయిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) అనగా ఒకవేళ మానవుడు మరణాన్ని గుర్తుంచుకున్నచో అదే హితబోధ చేయుటకు సరిపడును. తమ పరిస్థితులను చక్కదిద్దుకొనుటకు ఈ ఆంశమే చాలును.

అబ్దుల్లాహ్ బిన్ షద్దాద్ ఇలా తెలిపారు: నేను హ్రజత్ ఉమర్ రజి ఎక్కిళ్ళను విన్నాను. నేను చివరి వరుసలో ఉన్నాను. వారు ఈ సూక్తిని పఠిస్తున్నారు. ఇన్నమా అష్‌కూ బస్సి వ హుజ్‌ని ఇలల్లాహి. (యూసూఫ్: 87) అనగా నేను తన బాధను, దు:ఖాన్ని కేవలం అల్లాహ్ సన్నిధిలోనే వినిపించుకుంటాను. (సహి బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ ఇజ బకాల్ ఇమాముస్సలాతి)

ఈ కథనాన్ని హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మాహుల్లాహ్ గారు తమ ఒక జుమా ప్రసంగంలో వినిపించారు. ఈ కథనానికి చెందిన కొంత వివరణను తమ పదాలలో కూడ ఈవిధముగా వినిపించారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ షద్దాద్ ఇలా తెలిపారు. హ్రజత్ ఉమర్ రజి ఒకసారి నమాజ్‌ను చదివిస్తున్నారు. నేను చివరి వరుసలో ఉన్నాను. కాని హ్రజత్ ఉమర్ రజి దు:ఖము నాకు వినిపిస్తున్నది. వారు ఈ సూక్తిని పఠిస్తున్నారు. ఇన్నమా అష్‌కూ బస్సి వ హుజ్‌ని ఇల ల్లాహి (యూసూఫ్: 87) నేను అల్లాహ్ సన్నిధిలోనే నా బాధను, దు:ఖాన్ని వెల్లబుచ్చుకుంటాను. ఇతరుల ముందు వెల్లబుచ్చుకోవలసిన అవసరం నాకు లేదు. కావున ఎవరైతే దైవ ద్యానంలో నిమగ్నమై ఉంటారో వారు తమ దు:ఖాన్ని, బాధను వెల్లబోసుకోవడానికి వారికి దేవుడు తప్ప మరొకరి జ్ఞాపకం రాదు. అక్కడే వారు తమ బాధను తెలికగా చేసుకుంటారు. ఈ కథనాన్ని ఉల్లేఖించువారు ఇలా తెలిపారు. చివరి వరుసలో ఉన్నాను. అక్కడికి కూడ హ్రజత్ ఉమర్ రజి యదలో ఉన్న బాధతతోకూడిన ఆహకారాలు వినిపించసాగాయి.

(ఖుత్బాతే తాహిర్, సంపుటి 13, పుట 248-249)

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

హ్రజత్ ఉమర్ రజి గతంలో సేవ చేసినవారిని, త్యాగాలు చేసిన వారిని ఏ విధముగా సత్కరించేవారో తెల్పు కొన్ని కథనాలు గలవు. సఅలబ బిన్ అబూ మాలిక్ ఇలా తెలిపారు. హ్రజత్ ఉమర్ బిన్‌ఖత్తాబ్ రజియల్లాహ్ అన్‌హు మదీనాకు చెందిన మహిళలలో కొందరికి దుపట్టాలు పంచిపెట్టారు. చాలా ఖరీదైన దుపట్టాలు వచ్చాయి. వాటిలో నుండి ఒక దుపట్టా మిగిలిపోయింది. వారి వద్ద ఉన్నటు వంటి వారిలో ఒకరు ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీరుల్ మోమినీన్! మీరు దీనిని మీ వద్ద ఉన్నటు వంటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుమార్తేకు ఇవ్వండి. అనగా హ్రజత్ అలీ రజి కుమార్తే హ్రజత్ ఉమ్మే కుల్సూమ్‌కు . హ్రజత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఉమ్మే సలీత్ ఎక్కువ అర్హూరాలు. కాదు అన్నారు. ఉమ్మే సలీత్ అందుకు ఎక్కువ అర్హూరాలు అని తెలిపారు. హ్రజత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. హ్రజత్ ఉమ్మే సలీత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసిన అన్సార్ మహిళలో ఒకరు. వారు ఉహద్ యుద్దంలో మా కోసం నీటి సంచులను మోసుకొని వచ్చారు అని హ్రజత్ ఉమర్ రజి అన్నారు. (సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ జికర్ ఉమ్మే సలీత్, హదీస్ 4071)

మరల త్యాగాలు చేయువారి త్యాగాలను గౌరవిస్తూ సత్కరించిన ఆంశంను గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు. జైద్ బిన్ అస్లం తన తండ్రిని ఆధారం చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. నేను ఒకసారి హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హుతో కలిసి సంతకు వెళ్ళాను. హ్రజత్ ఉమర్ రజిను ఒక యువతి వచ్చికలిసి, ఓ అమీరుల్ మోమినీన్! నా భర్త చనిపోయాడు. చిన్న చిన్న పిల్లలు ఉన్నారు. అల్లాహ్ ప్రమాణం! మేక తొంటి కూడ మాకు దొరకడం లేదు. వారికి వ్యవసాయ భూమి లేదు, పాలిచ్చే గేదలు లేవు. ఆకలి వలన ఆ పిల్లలు చనిపోతారనే భయం పట్టుకున్నది. నేను జుఫాఫ్ బిన్ ఈమా ఘిఫార్ కుమార్తెను. నా తండ్రి హుదేబియాలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉన్నారు అని హ్రజత్ ఉమర్ రజి తెల్పినది. హ్రజత్ ఉమర్ రజి ఆమే మాటలను వింటూ అక్కడే నిలిచున్నారు. ముందుకు వెళ్ళలేదు. హ్రజత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఎంత దగ్గరి బంధుత్వం. ఆ తరువాత హ్రజత్ ఉమర్ రజి తిరిగి వెళ్ళి ఇంట్లో ఉన్నటు వంటి ఒక బలమైన ఒంటెను తీసుకొని దానిపై రెండు బస్తాల ధాన్యమును, వాటి మధ్యలో సంవత్సరానికి సరిపడ ధనమును, దుస్తువులను తీసుకొని వచ్చారు. ఆ ఒంటె ముక్కు త్రాడును ఆ మహిళ చేతికి ఇస్తూ, దీనిని తీసుకొని వెళ్ళుము. ఇవి పూర్తి కాక ముందే అల్లాహ్ తాలా మీకు అధికముగా అనుగ్రహించును అని అన్నాడు. ఒక వ్యక్తి ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఆ మహిళ చాల ఎక్కువగా ఇచ్చారనుకుంటున్నాను అని అన్నాడు. హ్రజత్ ఉమర్ రజి ఇలా అన్నాడు నీ తల్లి నిన్ను పోగోట్టుకొను గాకా!, అనగా కోపంను ప్రదర్శించారు. అల్లాహ్ ప్రమాణం! నేను ఆ మహిళ యొక్క తండ్రిని, సోదరుడిని ఇప్పుడు కూడ కళ్ళ ముందే చూస్తున్నాను. వారు చాలా రోజుల వరకు ఒక కోటను ముట్టడి చేశారు. చివరికి దానిని వారు జయించారు.ఆ తరువాత ఉదయం వేళ మేము వారి ఇరువురి భాగాలను మా మధ్యలో పంచిపెట్టాము. అనగా ఆ కోటను ఆ ఇరువురు జయించారు. కాని యుద్ధ సంపదను మాత్రం ముసల్మానులందరికి పంచి పెట్టారు. ఒక విధముగా చూసినచో మేము వారిసంపదను కూడ పంచిపెట్టుకున్నాము. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వతుల్ హుదేబియా, హదీస్ 4160-4161) మొత్తానికి ఈ కారణం చేత ఆ మహిళ సహాయం పొందుటకు అర్హూరాలు అగును.

వృద్దులు, వికలాంగులు, మరియు నిస్సహాయ మహిళల, ప్రజల అవసరాలను ఏ విధముగాతీర్చేవారు తెలుయజేయు కథనము ఒకటి గలదు. హ్రజత్ తల్హా రజి ఇలా ఉల్లేఖించారు. ఒకసారి హ్రజత్ ఉమర్ రజి రాత్రి వేళ బాగా చీకటి పడిన తరువాత ఇంటి నుండి బయటికి వస్తుండగా హ్రజత్ తల్హా చూశారు. హ్రజత్ ఉమర్ రజి ఒక ఇంట్లోకి వెళ్ళారు, ఆ తరువాత రెండవ ఇంట్లోకి వెళ్ళారు. ఉదయం వరకు హ్రజత్ ఉమర్ రజి ఒక్కొక్క ఇంటికి వెళ్ళుతూనే వచ్చారు. అక్కడ ఒక ఆంధురాలైన వృద్ధురాలు కూర్చొని యున్నది. హ్రజత్ తల్హా రజి ఆమెను అడిగి తెలుసుకున్నాడు. రాత్రి మీ ఇంటికి వచ్చిన వ్యక్తి ఏం పని చేశాడు?.ఆ వృద్దురాలు

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

ఈ విధముగా సమాధానం ఇచ్చింది. అతడు చాలా కాలం నుండి నాకు సేవ చేసేవాడు. నా పనిలో నాకు చేదోడుగా ఉండేవాడు. నా మలినాలను శుభ్రం చేసేవారు. ఇది విని హజ్రత్ తల్హా రజి సిగ్గుతో తనను తాను ఇలా అనుకున్నాడు. ఓ తల్హా! నీ తల్లి నిన్ను కోల్పోవుగాకా!. ఎంత విచారకరమైన విషయం. నీవు ఉమర్ రజి తప్పులను అన్వేషించుటకు బయలుదేరినావు. కాని ఇక్కడ వ్యవహారము మరోక విధముగా ఉన్నది. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఇబ్నే జూజి పుట 58, ప్రచురణ అల్ మిస్రియతు అల్ అజ్హర్) పాలకులకు సేవచేయు ఒక గొప్ప ప్రామాణికంను హజ్రత్ ఉమర్ రజి నెలకొల్పారు.

హజ్రత్ ఉమర్ రజి ప్రజల అవసరాలను, మహిళల, పిల్లల అవసరాలను తీర్చునట్టి కథనాలు చాలా అధికముగా గలవు. వారి దైవభీతి తో వారి అవసరాలను పూర్తి చేసేవారు. ఎంతగానో ఆందోళన చెందేవారు. వారు రజి ఒకరి అవసరం పూర్తి కాలేదని వారు గ్రహించినప్పుడు, అట్టి వ్యక్తి తన రాజ్యంలో ఉన్నచో చాలా అధికముగా ఆందోళన చెందేవారు. కొన్ని ఉదాహరణలను నేను గత జుమా ప్రసంగంలో కూడ తెలియజేశాను. ఉదా॥ ఏ విధముగా ఒక సందర్భములో అర్ధరాత్రి వేళ ఒక మహిళను పిల్లలు ఏడ్వడానికి గల కారణాన్ని తెలుసుకోగా, ఆ మహిళ ఉమర్ రజి పాలు త్రాగే పిల్లల కోసం ప్రత్యేకమైన రేషన్ ఇవ్వడం లేదు. అందుకే నేను ఈ పిల్లవాడికి అన్నం తినిపించడం అలవాటు చేయడం కోసం పాలు ఇవ్వడం లేదు. కావున ఆకలితో ఏడుస్తున్నాడు అని సమాధానం ఇచ్చింది. ఈ విషయం తెలుసుకొని హజ్రత్ ఉమర్ రజి చాలా ఆందోళనకు గురైనారు. వెంటనే భోజన సంబంధిత సామాగ్రిని, నగదును అందించారు. ఆ తరువాత జన్మించిన పిల్లలకు కూడ రేషన్ లభిస్తుందని ప్రకటన చేశారు.

(అల్ బిదాయతు, వన్నిహాయతు,లి ఇబ్నే కసీర్, సంపుటి 10, పుట 185-186, ప్రచురణ దారుల్ హిజర్ 1997)

అదే విధముగా మరొక సందర్భములో ఒక బాటసారి మహిళ చుట్టు ప్రక్కల బస చేసింది. తినడానికి కూడ ఏమియు లేకుండెను. వారి పిల్లలు కూడ ఆకలితో ఏడుస్తున్నారు. ఉమర్ రజికు ఈ విషయం తెలియగానే కలత చెందుతూ వెంటనే స్టోర్ నుండి తినుబంధారాలు మరియు నగదును తీసుకొని వారికి అందించారు. స్వయముగా వంటలు వండి, వారికి వడ్డించి, పిల్లలు భుజించిన తరువాత చిరునవ్వు చిందించే వరకు వారు ఆందోళన చెందుతూనే ఉన్నారు. ఆ తరువాతనే వారు తిరిగి వెళ్ళారు. ( తారీఖే తబ్రీ, లి ఇబ్నే జరీర్, సంపుటి 5, పుట 62,... ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్రూత్ 1998).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిఈ విధముగా తెల్పుచున్నారు: " హజ్రత్ ఉమర్ రజిను చూడండి. వారి ప్రభావం, అధికారం వలన ఒకవైపు ప్రపంచపు గొప్ప గొప్ప రాజులే వణికి పోతుండేవారు. ఖైసర్ మరియు కిస్రాల సామ్రాజ్యాలు కూడ వణికిపోతుండేవి. కాని రెండవ వైపు అంధాకారపు చీకటిలో వారు రజి ఒక గ్రామీణ మహిళ పిల్లలు ఆకలితో ఉండడాన్ని చూసి హజ్రత్ ఉమర్ రజి వంటిగొప్ప వ్యక్తిత్వంగల వారు ఆందోళనకు గురికాసాగారు. వారు స్వయముగా తమ వీపుపై పిండి బస్తాలను ఎత్తుకొని, నెయ్యి డబ్బాను తన చేతితో పట్టుకొని వారి వద్దకు చేరుకున్నారు. స్వయముగా భోజనం వండి పిల్లలకు వడ్డించేంత వరకు, ఆ తరువాత ప్రశాంతముగా నిద్రించే వరకు వారు రజి అక్కడి నుండి రాలేదు. '8 (సేరే రుహాని, (6) అన్వారుల్ ఉలూమ్, సంపుటి 22, పుట 596)

మరొక కథనము హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి సాయంత్రం వేళ మదీనాకు చేరుకున్న తరువాత ప్రజల నుండి వేరుగా ఉండేవారు. తద్వారా వారి పరిస్థితులు తెలియవచ్చునని భావించేవారు. అనగా ఆ బృందం నుండి వేరుగా ఉండేవారు. మరోవైపు వెళ్ళేవారు. తద్వార ప్రజల సమస్యలను తెలుసుకునేవారు. ఈ క్రమంలోనే వారు ఒక వృద్దురాలి ముందు నుండి వెళుచున్నారు. ఆమే తన గుడారంలో ఉన్నది. వారు రజి ఆ వృద్దురాలిని మంచి చెడులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆ వృద్దురాలు ఇలా అన్నది. ఓ వ్యక్తి ఉమర్ రజి ఏమి చేశాడు?. వారు రజి ఇలా అన్నారు. వారు అక్కడే ఉన్నారు కదా! సాయంత్రం వేళ వచ్చారు కదా! అప్పుడు ఆ మహిళ ఇలా అన్నది. అల్లాహ్ తాలా అతనికి నా తరుపున ఎలాంటి ప్రతిఫలమును అందించకుండా ఉండును గాకా!. వారు రజి ఇలా అన్నారు. ఎంత దుశ్చర్య!. ఎందుకు?.అనగా నీవు ఎందుకు అలా అంటున్నావు?. ఆ వృద్దురాలు ఇలా అన్నది. అతడు ఖలీఫాగా నియమించడిన నాటి నుండి నేటి వరకు అతని నుండి నాకు ఎలాంటి బహుమానం లభించలేదు. దీనార్ గాని దిర్హం గాని అందలేదు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు: ఎంతటి విచారకరం!. ఉమర్‌కు నీ గురించి ఎలా తెలుస్తుంది?. ఆ వృద్దురాలికి వారే హజ్రత్ ఉమర్ రజి అనే విషయం తెలియదు. నిజానికి నీవు చాల దూరంలో ఉన్నావు. దూరముగా, అడవికి సమీపంలో ఉంటున్నావు. ఆ వృద్దురాలు మరల ఈ విధముగా తెలిపింది. సుబ్‌హానల్లాహ్! ఆ మహిళ సుబ్‌హానల్లాహ్ అని పలికింది. ఒకరు ప్రజలపై పర్యవేక్షడిగా నియమించబడినప్పుడు అతనికి తూర్పు, పడమరలలో ఉత్తర దక్షిణాలలో ఏమి ఉన్నదో తెలియక పోవడం ఎంత విచిత్రం. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఏడుస్తూ ఆ వృద్దురాలి వైపు శ్రద్ధతో చూశారు. ఆపై ఇలా అన్నారు. ఓ ఉమర్ ! ఓ ఉమర్ ! ఎంత మంది ఇలా వాగ్దానలు చేయు వారు ఉన్నారో కదా!. ప్రతి ఒక్కరు నీ కన్న ఎక్కువ ధార్మిక అవగాహనను కల్గియున్నారు. ఓ ఉమర్. ఆ తరువాత హజ్రత్ ఉమర్ ఆ మహిళతో ఇలా అన్నారు. నీవు నీకు జరిగిన అన్యాయాన్ని ఎంతకు అమ్ముకోగలవు?. నేను అతనిని నరకం నుండి కాపాడాలను కుంటున్నాను. అనగా హజ్రత్ ఉమర్‌రజిను నరకం నుండి కాపాడాలను కుంటున్నాను. కావున నీకు జరిగిన అన్యాయానికి ఎంత పరిహారమును కోరుకుంటున్నావు? అని అడిగారు. ఆ మహిళ నీవు నాతో ఆటలు ఆడకుము. అల్లాహ్ నిన్ను కరుణించుగాకా!. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇది ఆట కాదు అని తెల్పి, పదే పదే అభ్యర్థించారు. చివరికి ఆ అన్యాయానికి పరిహారంగా 25దీనార్‌లు తీసుకొనుటకు అంగీకరించినది. వారి మధ్య సంభాషణలు జరుగుతుండగానే హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ రజి మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్‌లు వచ్చారు. వారి ఇరువురు రావడంతో అస్సలాము అలైక యా అమీరుల్ మోమినీన్ అని సలాం చేశారు. ఆ పదాలను వినడంతోనే ఆ మహిళ తన చేతులను తన తలపై పెట్టుకున్నది. దేవుడు నాకు మేలు చేయును గాకా! అని దుఆ చేసుకున్నది. నేను అమీరుల్ మోమినీన్‌ను గురించి వారి ముందే చెడుగా మాట్లాడానా?. అమీరుల్ మోమినీన్ ఆ మహిళతో ఇలా అన్నారు. నీ తప్పేమి లేదు. అల్లాహ్ నిన్ను కనికరించుగాకా!. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి ఒప్పందం రాసుకోవడానికి ఒక తోలు ముక్కను తెప్పించారు. కాని దొరకలేదు. అందుకని తాను కప్పుకున్న దుప్పటి నుండి ఒక కొనను చింపి ఒప్పందం వ్రాసుకున్నారు. బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం. ఉమర్ మరియు ఫలాన మహిళ మధ్య కుదుర్చుకుంటున్న ఒప్పందం ఇది. నేను ఖలీఫాగా నియమించబడిన నాటి నుండి నేటి వరకు ఆ మహిళకు జరిగిన అన్యాయాన్ని 25 దీనారులకు ఆ మహిళ నుండి కొనుగోలు చేశాను. ఒకవేళ ఆ మహిళ ప్రళయ దినమున అల్లాహ్ ముందు నిలబడి దావా చేసినచో నాకు అట్టి దావాకు ఎలాంటి సంబంధం ఉండదు. అలీ బిన్ అబూ తాలిబ్ మరియు అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజిలు సాక్షి సంతకాలు చేశారు. ఆ ఒప్పందాన్ని హజ్రత్ అలీ రజికు అప్పగిస్తూ ఇలా అన్నారు. ఒకవేళ నేను నీ కంటే ముందుగా ఈ ప్రపంచం నుండి వెళ్ళినచో ఈ ఒప్పందాన్ని నాతో పాటు సమాధి చేయగలరు. (ఇజాఇజాలతుల్ ఖుఫాఅ అన్ ఖులఫాఅ అనువాదం సంపుటి 3, పుట 246-278, మనాకిబ్ ఫారూఖ్ ఆజం, ప్రచురణ ఖదీమి కుతుబ్ ఖానా కరాచి)

పిల్లలకు వివాహ సంబంధాలు చూడడానికి ఎలాంటి ప్రామాణికంను చూడాలి. నేటి రోజులలో పెద్ద పెద్ద, గొప్ప గొప్ప ప్రామాణికాలను ఏర్పాటు చేసుకోవడాన్ని మనం చూస్తున్నాము. కాని హజ్రత్ ఉమర్ రజి ప్రామాణికం ఏమిటి?. ఈ అంశాన్ని తెలియజేయు కథనాలు ఇలా గలవు. హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా ఉల్లేఖించారు. వీరు హజ్రత్ ఉమర్ రజితో స్వతంత్రతను పొందారు. సాధారణ రాత్రుల వలే ఒక రాత్రి నేను అమీరుల్ మోమినీన్‌తో పాటు మదీనా చుట్టు ప్రక్కల పర్యటించ సాగాము. ఆ పర్యటణలో అమీరుల్ మోమినీన్ కొన్ని ఘడియల కొరకు

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**

**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

అనగా కొంత సమయం కొరకు విశ్రాంతి తీసుకోవడం కోసం ఒక గోడ ప్రక్కకు కూర్చున్నారు. అది ఒకరి ఇంటి గోడ. ఆ గోడను ఆనుకొని కూర్చున్నారు. ఆ సమయంలో వారి రజికి వినిపించినది. ఆ ఇంట్లో ఒక వృద్ధురాలు తన కుమార్తెతో ఇలా అంటున్నది. లే లేచి పాలలో నీళ్ళు కలుపు. అందుకు ఆ కుమార్తె ఇలా సమాధానం ఇచ్చినది. నీకు తెలియదా? పాలలో ఎవరు కూడ నీళ్ళు కలుపకూడదని అమీరుల్ మోమినీన్ ప్రకటన చేయించారు కదా!. అందుకు ఆ తల్లి ఇప్పుడు అమీరుల్ మోమినీన్ మన వద్ద లేడు, వారి ప్రకటన మన వద్ద లేదు అని సమాధానం ఇచ్చింది. అందుకు ఆ కుమార్తె అల్లాహ్ ప్రమాణం! వారి ముందు మనం విధేయతను ప్రదర్శిస్తూ, వారి లేని సమయంలో అవిధేయతను పాటించడం మనకు భావ్యం కాదు అని తెల్పినది. హజ్రత్ ఉమర్ రజి ఆ సమాధానంను విని చాలా సంతోషించారు. తనకు తోడుగా ఉన్న వ్యక్తితో ఓ అస్లం! ఈ ఇంటికి ఒక గుర్తు పెట్టుము. ఈ ఇంటి గుమ్మానికి ఒక గుర్తుపెట్టుము అని ఆదేశించారు. మరుసటి రోజు ఉమర్ రజి ఒకరిని పంపించి, ఆ యువతిని తన కుమారుడైన ఆసింకు ఇచ్చి వివాహం చేయు సందేశాన్ని పంపించారు. ఆ యువతి నిజాయితి, పవిత్రతను చూసి తన కుమారుడితో వివాహం జరిపించారు. వారి ద్వారా ఆసింకు ఒక కుమార్తె జన్మించినది. హజ్రత్ ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ ఆ కుమార్తె సంతానానికి చెందిన వారే. (ఇజాఇజాలతుల్ ఖుఫాఅ అన్ ఖులఫాఅ అనువాదం సంపుటి 3, పుట 281-282, మనాకిబ్ ఫారూఖ్ ఆజం, ప్రచురణ ఖదీమి కుతుబ్ ఖానా కరాచి).

మరొక కథనములో ఈ విధముగా గలదు. సల్మా ఇలా ఉల్లేఖించారు. ఒకసారి నేను వీధిలో నడుస్తున్నాను. హజ్రత్ ఉమర్ రజి కూడ తన ఏదో పనిపై వస్తున్నారు. వారి రజి చేతిలో ఒక కొరడా ఉన్నది. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఓ సల్మా! వీధిలో ప్రక్కకు జరిగి నడువుము. ఆపై మెల్లగా నన్ను కొరడాతో కొట్టారు. కాని ఆ కొరడా నా చొక్కా అంచుకు తగిలినది. నేను మధ్య మార్గం నుండి తప్పుకున్నాను. ఉమర్ రజి కూడ మౌనంగా ఉండిపోయారు. అలా సంవత్సరం గడిచి పోయింది. ఆ తరువాత మరొసారి హజ్రత్ ఉమర్‌రజి నాకు వీధిలో కనిపించారు. వారు రజి ఇలా అన్నారు. ఓ సల్మా! ఈ సంవత్సరం హజ్‌కు వెళ్ళాలనే కోరిక ఉన్నదా? అందుకు నేను ఓ అమీరుల్ మోమినీన్ ఉన్నది అని సమాధానం ఇచ్చాను. ఉమర్ రజి నా చేతిని పట్టుకొని తమ ఇంటికి తీసుకవెళ్ళారు. ఒక సంచిలో నుండి 600ల దిర్హములను నాకు ఇచ్చారు. ఆపై ఇలా అన్నారు. ఓ సల్మా! ఈ నగదును నీ అవసరాల కోసం ఖర్చు చేసుకొనుము. ఈ నగదు ఒక సంవత్సరం క్రితం నిన్ను నేను కొరడాతో కొట్టిన దానికి పరిహారం అని అన్నారు. సల్మా ఇలా అన్నారు. నేను ఇలా విన్నవించుకున్నాను. అల్లాహ్ ప్రమాణం! అమీరుల్ మోమినీన్ నేను ఈ విషయాన్ని మర్చిపోయాను. ఈ రోజు మీరు దానిని గుర్తు చేశారు.

(సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్, ఇబ్నుల్ జూజిం పుట 98, ప్రచురణ అల్ మిస్రియ్యతుల్ అజ్‌హర్)

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కూడ సంతలో ధరలు ఎలా ఉన్నవి? అని పర్యవేక్షించేవారు. ఆయా ధరల వలన ఏ నగరవాసునికి ఎలాంటి నష్టం వాటిల్లకూడదని చూసేవారు. ఈ క్రమంలోనే ఒక కథనము గలదు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: క్రయవిక్రయాలు చిన్నా భిన్నం కాకుండా చూసుకోవడం కూడ నగర వాసుల హక్కులలో ఒకటి. ఇస్లాం ధర్మము ఈ హక్కును విస్మరించలేదనే విషయాన్ని మనం చూస్తూనే ఉన్నాము. ఈ క్రమంలోనే ఇస్లాం ధరలను పెంచి అధిక రేట్లకు విక్రయించు పద్ధతిని నిరోదించినది. అదే విధముగా ఇతరులకు నష్టం కల్గించుటకు, వారి వ్యాపారాలను నష్టపర్చుటకు ధరలను తగ్గించడం వంటివి చేయడాన్ని నివారించినది. " ఈ రోజులలో మార్కెట్‌లలో ఇలాగే జరుగుతున్నది. " ఒకసారి మదీనాలో ఒక వ్యక్తి ఎంత తక్కువ ధరకు ద్రాక్షను విక్రయిస్తున్నాడనగా ఆ ధరకు ఇతర వ్యాపారులు విక్రయించలేరు. హజ్రత్ ఉమర్ రజి అక్కడి నుండి వెళ్ళుచూ ఆ వ్యక్తిని మందలించాడు. ఎందుకనగా అలా చేసినచో ఇతర వ్యాపారులకు నష్టం వాటిల్లుతుంది. మొత్తానికి ఇస్లాం ధరలను పెంచడాన్ని, ధరలను తగ్గించడాన్ని అడ్డుకున్నది. తద్వారా ప్రజలకుగాని, వ్యాపారులకు గాని ఎలాంటి నష్టం వాటిల్ల కూడదనేది లక్ష్యం." (తఫ్సీరే కబీర్, సంపుటి 10, పుట 307)

ఆమిర్ ఇలా ఉల్లేఖించారు: ఒక వ్యక్తి ఉమర్ వద్దకు వచ్చిఇలా విన్నవించుకున్నాడు. నాకు ఒక కూతురు ఉండేది. మూర్ఖత్వపు కాలంలో నేను ఆ కుమార్తెను ప్రాణాలతోనే సమాధి చేశాను. కాని ఆ తరువాత నేను ప్రాణాలు పోవడానికి ముందే మరల బయటికి తీశాను. ఆమే ఇస్లాంను స్వీకరించినప్పుడు ఆమేపై అల్లాహ్ వైపు నుండి హద్దు వేయబడింది. తప్పుడు పని చేసినందున శిక్షపడింది. అందుకుని ఆమే ఆత్మహత్య చేసుకోవడానికి ఒక కత్తిని తీసుకున్నది. ఆమే కొన్ని నరాలను కోసుకున్నది. నేను ఆమేకు వైద్యం చేయించాను. ఫలితముగా ఆమే ఆరోగ్యం కుదుట పడింది. ఆ తరువాత ఆమే ప్రాయశ్చిత్తం చేసుకున్నది. ఓ అమీరుల్ మోమినీన్! ఇప్పుడు ఆ అమ్మాయికి పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి. వివాహం చేయమని నన్ను అడుగుతున్నారు. నేను ఆమే గత జీవితాన్ని గూర్చి వారికి తెలియజేయాలా? వద్దా?. ఆమే గత జీవితాన్ని చెప్పాలా వద్దా?. ఆమేకు ఏం జరిగింది?. ఆమే తన జీవితాన్ని ఏం చేసుకున్నది? అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ తాలా ఆమే తప్పిదాలను కప్పిపుచ్చాడు. అలాంటప్పుడు నీవు దానిని బహిర్గతం చేస్తావా? అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ నీవు ఆమేగత జీవితం నుగూర్చి ఎవరికైన చెప్పినచో నగరవాసులందరి ముందు నీకు గుణపాఠం చెబుతాను. ఆమే వివాహం ఒక పవిత్రమైన ముసల్మాను మహిళగా వివాహం జరిపించుము అని అన్నారు. (తఫ్సీరే తబ్రీ, భాగం 6, మాయిదా అధ్యాయం, పుట 127, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి అత్తబిఅతుల్ ఉలా 2001) గత విషయాలను వదిలి వేయండి.

తావూన్ అమ్వాస్ బారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడు విషయంలో హజ్రత్ ఉమర్ రజికు ఎంత చింతన కల్గియుండేదో? తెలియజేయు కథనాలు ఈ విధముగా గలవు. రమ్లా మరియు బైతుల్ ముఖద్దస్ మధ్యలో ఆరు మైళ్ళ దూరంలో ఒక లోయ ఉన్నది. ఆ లోయ పేరు అమ్వాస్. చారిత్రక గ్రంథాలలో ఈ విధముగా గలదు. ఇక్కడి నుండే

వ్యాపించినది. సిరియా లో వ్యాపించినది. అందుకే దానికి తావూన్ అమ్వాస్ అని నామకరణం చేశారు. ఈ వ్యాధి వలన సిరియాలో చాలా మంది మరణించారు. కొందరి దృష్టిలో 25వేల మంది మరణించినట్లు గలదు. హిజ్రి 17వ సంవత్సరం లో హజ్రత్ ఉమర్ రజి మదీనా నుండి సిరియాకు బయలు దేరినారు. సర్ఘ్ ప్రాంతానికి చేరుకొని సేనాధిపతులను కలిసారు. సర్ఘ్ కూడ సిరియా మరియు హిజాజ్ ప్రాంతాల సరిహద్దులో ఉన్నటు వంటి తబూక్ అనే ఒక లోయకు చెందిన నగరం. అమ్వాస్‌లో తావూన్ వ్యాపించిన విషయం హజ్రత్ ఉమర్ రజికు తెలియజేశారు. కావున వారు రజి సలహాలు సంప్రదింపుల తరువాత తిరిగి వచ్చారు. ఈ ప్రయాణానికి చెందిన వివరణాత్మక అంశాలు బుఖారికి చెందిన ఒక కథనములో గలవు. గతంలో కూడ ఈ కథనమును ఒక సందర్భమున ప్రస్తావించడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి సర్ఘ్ ప్రాంతానికి చేరుకోగా, సైన్యపు సేనాధిపతి అయినా హజ్రత్ ఉబైదుల్లాహ్ మరియు వారి మిత్రులు హజ్రత్ ఉమర్ రజిను కలిసారు. వారు సిరియాలో తావూన్ వ్యాపిస్తున్న విషయాన్ని హజ్రత్ ఉమర్ రజికు తెలియజేశారు. హజ్రత్ ఉమర్ రజి సలహాలు సేకరించుటకు ప్రారంభ కాలపు ముహాజిర్లను ఆహ్వానించారు. హజ్రత్ ఉమర్ రజి వారితో చర్చించారు. కాని ఆ ముహాజిర్లలో విభేదాలు తలెత్తాయి. కొందరు వెనుదిరిగి వెళ్ళిపోకూడదని వాదించగా, మరి కొందరు ఈ సైన్యంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఉన్నారు. కావున వారు ఈ వ్యాధికి గురికాకుండా కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉన్నదని వాదించారు. హజ్రత్ ఉమర్ రజి ముహాజిర్లను పంపించారు, ఆపై అన్సార్‌లను పిలిపించారు. వారితో కూడ చర్చించారు. అన్సార్‌లు కూడ ముహాజిర్ల వలే భిన్నాభిప్రాయాలను వ్యక్త పరిచారు. హజ్రత్ ఉమర్ రజి వారిని కూడ పంపించారు. ఆపై మక్కా విజయ సందర్భంలో ఇస్లాంను స్వీకరించి మదీనాకు వచ్చినటు వంటి వృద్ధ ఖురైషులను పిలిపించారు. వారు ముక్త కంఠంతో ఒకే సలహాను ఇచ్చారు. వారందరిని తీసుకొని వెనుదిరిగి పొమ్ము, వ్యాధి వ్యాపిస్తున్న ప్రాంతానికి ప్రజలను తీసుకొని వెళ్ళకుము. హజ్రత్ ఉమర్ రజి వెనుదిరిగి వెళ్ళుటకు ప్రకటన చేయించారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఆ సమయంలో ఈ విధముగా ప్రశ్నించారు. దేవుని ప్రత్యేక ధర్మచట్టం నుండి పారిపోవడం సాధ్యమేనా?. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూఉబైదహ్ రజితో ఇలా అన్నారు. ఓ అబూ ఉబైదహ్! నీవు మరెవరైన ఈ ప్రశ్న అడిగినచో బాగుండేది. హాఁ మేము అల్లాహ్ యొక్క ప్రత్యేక చట్టం నుండి పారిపోతు అల్లాహ్ యొక్క మరొక చట్టం వైపు చేరుకోబోతున్నాము.

ఒకవేళ నీ వద్ద ఒంటెలు ఉన్నచో నీవు వాటిని తీసుకొని ఒక వైపు ఎండు గడ్డి, మరో వైపు పచ్చి గడ్డి ఉన్నటు వంటి కంచెకు తీసుకొని వెళ్ళి నీవు వాటిని పచ్చి గడ్డి వద్ద మేపినా అది దైవ చట్టమే అవుతుంది. ఒకవేళ ఎండు గడ్డి వద్ద మేపినా కూడ అది దైవ చట్టమే అవుతుంది. కథకుడు మరల ఇలా తెలిపాడు: అంతలోనే హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కూడ వచ్చారు. వారు తమ ఇతర కర్తవ్యంలో

నిమగ్నం కావడం వలన ముందుగా రాలేకపోయారు. ఈ సమస్యకు నా వద్ద పరిష్కారం ఉన్నదని అని అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. ఏ ప్రాంతంలోనైన ఏదేని వ్యాధి ప్రభలినట్టు మీకు తెలిసినచో మీరు ఆప్రాంతానికి వెళ్ళకండి. ఒకవేళ మీరు ఉన్నటువంటి ప్రాంతంలోనే ఆ వ్యాధి ప్రభలుచున్నచో మీరు ఆ ప్రాంతాన్ని వీడి ఇతర ప్రాంతాలకు పరుగులు తీయవద్దు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అక్కడి నుండి తిరిగి వెళ్ళిపోయారు. (సహి బుఖారి కితాబుల్ త్తిబ్, బాబ్ మా యుజ్‌కర్ ఫి త్తావూన్, హదీస్ సంఖ్య 5729) ( అత్తబ్ఖాతుల్
కుబ్రా, సంపుటి 3, పుట 214-215, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్1990)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 177-178, సంపుటి 3, పుట 239, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

హజ్రత్ ఉమర్ రజి మదీనా నుండి వచ్చారు. ఇంకా వ్యాధి వ్యాపిస్తున్న ప్రాంతానికి చేరుకోలేదు. అందుకే వారు తమ తోడు ఉన్నవారందరిని తీసుకొని వెనుకకు వచ్చారు. కాని హజ్రత్ అబూ ఉబైదుల్లాహ్ రజి సైన్యానికి సైన్యాధిపతి, చాలా కాలం నుండి అక్కడే ఉన్నారు కావున వారు రజి మరియు ముస్లిం సైన్యం తిరిగి తావూన్ వ్యాపించిన ప్రాంతాలకు తిరిగి వెళ్ళారు. వారు ఎక్కడైతే ఉండేవారో అక్కడికే వెళ్ళారు. మదీనా చేరుకున్న తరువాత హజ్రత్ఉమర్ రజి సిరియా దేశ ముసల్మానులను గూర్చి వారిని తావూన్ నుండి ఎలా కాపాడాలి అని ఆలోచించసాగారు.

ప్రత్యేకించి హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ రజిను గూర్చి చాలా చింతించారు. ఒకరోజు హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్‌కు ఒక లేఖ వ్రాసారు. నాకు మీతో ఒక ముఖ్యమైన పని ఉన్నది. కావున ఈ లేఖ అందడంతోనే మీరు వెంటనే బయలుదేరి రండి అని ఆదేశించారు. ఒకవేళ ఈ లేఖ రాత్రి వేళ అందినచో ఉదయం వరకు వేచి చూడకుము. ఒకవేళ ఉదయం వేళ అందినచో రాత్రి వరకు వేచి ఉండకుము. హజ్రత్ అబూ ఉబైదహ్‌తో హజ్రత్ ఉమర్‌రజికు అంతటి ప్రేమ ఉండేది. హజ్రత్ అబూ ఉబైదహ్ ఆ లేఖను చదవడంతోనే ఇలా అన్నారు. నేను అమీరుల్ మోమినీన్ అవసరంను గూర్చి తెలుసుకున్నాను. అల్లాహ్ హజ్రత్ ఉమర్ రజిను కరుణించుగాకా!. వారు అంతరించిపోయేదానిని కాపాడాలనుకుంటున్నారు. అనగా నాకు ఏం జరుగబోతుందో అల్లాహ్ కు తెలుసు. అబూ ఉబైదహ్ రజి ఈ విధహుగా ఆలోచించారు. ఆ తరువాత ఆ లేఖకు సమాధానం వ్రాసి పంపారు. ఓ అమీరుల్ మోమినీన్! నేను మీ ఉద్దేశాన్ని తెలుసుకున్నాను. నన్ను పిలువకండి. ఇక్కడే ఉండనీయండి. నేను ముస్లిం సైనికులలో ఒక సైనికుడిని. దైవ నిర్ణయం మేరకు జరుగును. నేను వారిని ఎలా వదిలి రాగలను?. హజ్రత్ ఉమర్ రజి ఆ లేఖను చదివి ఎక్కి ఎక్కి పడి ఏడ్చారు. ఎదురుగా కూర్చున్న వారు ఓ అమీరుల్ మోమినీన్! హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మరణించారా? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి లేదు. కాని బహుశా అదే జరుగువచ్చును అని సమాధానం ఇచ్చారు. (సీర అల్లామా నబ్లా సంపుటి1, పుట18-19, అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్, అర్రిసాలతుల్ ఆలమియ్యత్ దిమిష్కస్ 2014)

హజ్రత్ ఉమర్ రజి అనుభవజ్ఞులైన అనుచరులతో సలహా సంప్రదింపులు సేకరించిన తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు ఒక లేఖ వ్రాసారు. మీరు ప్రజలను తీసుకొని నషీబ్ ప్రాంతాల వైపు బయలు దేరండి. ఏదేని ఎత్తైన, ప్రశాంత వంతమైన ప్రాంతాలకు వెళ్ళండి. క్రింది ప్రాంతాల కంటే ఎత్తైన ప్రాంతాలు, పర్వత ప్రాంతాలకు వెళ్ళిపోండి. అక్కడ స్వచ్ఛమైన గాలులు వీస్తుంటాయి. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఈ ఆదేశాన్ని గూర్చి ఆలోచిస్తున్న తరుణంలోనే తావూన్ వారికి వ్యాపించినది. తద్వారా వారు మృతి చెందారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తన ప్రతినిధిగా హజ్రత్ ముఆజ్ బిన్‌జబల్ రజిను నియమించారు. కాని వారు కూడ తావూన్ దాటికి మృతి చెందారు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి తమ ప్రతినిధిగా హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజిను నియమించారు. వారు రజి ఒక ప్రసంగం చేశారు. ఈ వ్యాధి వ్యాపించడం ప్రారంభించినచో మంటల వలే వ్యాపిస్తుంది. కావున పర్వతాలలో దాచుకొని మీ ప్రాణాలను కాపాడుకోండి. మీరు వారిని తీసుకొని అక్కడి నుండి బయలు దేరండి. పర్వతాలు, గుట్టలపైకి వెళ్ళిపోండి. చివరికి కొంత కాలం తరువాత వ్యాధి తీవ్రత తగ్గిపోయింది. అలా నెమ్మది నెమ్మదిగా పూర్తిగా మాయమైపోయింది. హజ్రత్ ఉమర్ రజికు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ప్రసంగంను గూర్చి తెలియగా, ఆ ప్రసంగాన్ని ఇష్టపడడమే గాకుండా, హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు పంపిన ఆదేశాలను ఆచరించునట్లు ఆదేశాలు జారి చేశారు.

(సయ్యదినా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజం, ముహమ్మద్ హుసైన్ హైకల్, అనువాదం పుట 413, ఇస్లామీయ కుతుబ్ ఖానా, లాహోర్).

హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి కాకుండా హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ రజి, హజ్రత్ హారిస్ బిన్ హష్షామ్ రజి మరియు హజ్ర్ సుహైల్ బిన్ అమర్ రజి, హజ్రత్ ఉత్బా బిన్ సుహైల్ రజి వారితో పాటు మరి కొందరు ప్రముఖులు ఆ మహమ్మారికి గురై మృతి చెందారు. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 487, హిజ్రి 17వ సంవత్సరం. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)


తావూన్ అమ్వాస్ నుండి తిరిగి వచ్చిన విషయాన్ని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విధముగా ప్రస్తావించారు. వారు ఇలా తెలిపారు: " సిరియాలో యుద్ధాలు జరుగుతున్న తరుణంలో అక్కడ తావూన్ వ్యాపించింది. హజ్రత్ ఉమర్ రజి స్వయముగా అక్కడికి బయలు దేరినారు. అక్కడికి చేరుకొని ప్రజల సలహాల మేరకు ముసల్మానులను కాపాడుటకు తగిన చర్యలు తీసుకోవచ్చని భావించారు. కాని అప్పటికే వ్యాధి తీవ్రత పెరిగిపోయింది. కావున మీరు ఇక్కడ ఉండడం మంచిది కాదు, మదీనాకు తిరిగి వెళ్ళండి అని అనుచరులు సలహాలు ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి తిరుగు ప్రయాణం చేస్తున్నప్పుడు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అఫిరారన్ మిన్ ఖదరిల్లాహి? మీరు అల్లాహ్ చట్టం నుండి పారిపోతున్నారా? అనఅ అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్‌రజి వెంటనే సమాధానం ఇచ్చారు. నఅమ్ నఫ్రు మిన్ ఖదరిల్లాహి ఇలా ఖదరిల్లాహి హాc మేము అల్లాహ్ తాలా చట్టం నుండి మరొక చట్టం వైపు పరుగెడుతున్నాము. మొత్తానికి ప్రాపంచిక సాధనాలను పూర్తిగా వదిలి వేయడం సరికాదు. ప్రాపంచిక సాధనాలను ధార్మికతకు అనుగుణముగా మార్చుకోవాలి."

( అల్లాహ్ తాలా సే సచ్చా అవుర్ హఖీఖి తాఅల్లుక్ ఖాయిమ్ కర్నేమేహి హమారి కామియాబి హై. అన్వారుల్ ఉలూమ్, సంపుటి 21, పుట 104)

హజ్రత్ ఉమర్ రజి దుఆలు స్వీకరించబడు ఆంశాలను గూర్చి కొన్ని కథనాలు గలవు. హజ్రత్ ఖవ్వాత్ బిన్ జుబైర్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ప్రజలు కరువు కాటకాలను చూశారు. హజ్రత్ ఉమర్ రజి ప్రజలతో కలసి బయటికి వచ్చారు. వారికి రెండు రకాతుల నమాజ్ వర్షం కోసం చదువించారు. ఆ తరువాత తమ దుప్పటిని తమ భుజాలపై వేసుకున్నారు. దుప్పటి కుడి అంచును తమ ఎడమ భుజంపై వేసుకున్నారు. దుప్పటి ఎడమ అంచును తమ కుడి భుజంపై వేసుకున్నారు. అనగా చుట్టుకున్నారు. ఆ తరువాత తమ చేతులను దుఆ కొరకు పైకి ఎత్తినారు. ఇలా దుఆ చేశారు. అల్లాహుమ్మ ఇన్నా నస్తఘ్ ఫిరుక వ నస్తస్కీక ఓ అల్లాహ్! వైభవంతుడా! నిశ్చయముగా మేము నిన్ను క్షమాపణాలు కోరుచున్నాము. వర్షం కోసం ఆభ్యర్థిస్తున్నాను. వారు ఇంకా దుఆ చేస్తునే ఉన్నారు. ఆ ప్రాంతం నుండి ఇంకా లేచి నిలబడలేదు. వర్షం కురవడం మొదలైనది. కథకుడు మరల ఇలా తెలిపారు. మా గ్రామీణ ప్రాంత ప్రజలు హజ్రత్ ఉమర్ రజి వద్దకు వచ్చి ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీరుల్ మోమినీన్! ఫలాన ఫలాన రోజు మేము ఎడారులలో ఉన్నాము. మేఘాలు మమ్ము కమ్ముకున్నాయి. వాటిలో నుండి ఒక శబ్దాన్ని మేము విన్నాము. ఓ అబూ హఫ్స్! వర్షం ద్వారా నీకు సహాయం వచ్చింది. ఓ అబూ హఫ్స్! వర్షం ద్వారా నీకు సహాయం వచ్చింది.

(కంజూలుల్ ఆమాల్, సంపుటి 4, భాగం 8, హదీస్ 23533, కితాబు



స్వలాత్, భాగం 7, బాబ్ స్వలాతుల్ ఇస్తస్కా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2004)

హజ్రత్ ఉమర్ రజి మరొక దుఆ స్వీకరించబడి నైలు నది ప్రవహించు విషయమును గూర్చి ఇలా గలదు. నైలు నది ఎండిపోయినప్పుడు ఇస్లాం కంటే ముందు అక్కడి ప్రజలు దానిని కొనసాగించడం కోసం ఒక ఆచారాన్ని పాటించేవారు. ఆ ఆచారం ఎంత వరకు ప్రభావం చూపుతుందో, చూపదో అల్లాహ్‌కే తెలుసును. కాని ఇస్లాం స్వీకరించిన తరువాత ఆ ఆచారాన్ని అంతం చేశారు. ఆ ఆచారాన్ని అంతం చేయడానికి జరిగిన ఘటనను ఖైస్ బిన్ హజ్జాజ్ ఇలా ఉల్లేఖించారు. ఈజిప్ట్‌ను జయించిన రోజులలో అక్కడి ప్రజలు ఒక ఇస్లామేతర మాసంలో ఒక రోజు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి వద్దకు వచ్చి ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీర్! మా నైలు నది కోసం ఒక సాంప్రదాయం గలదు. దానిని పాటించనిచో అది ప్రవహించదు. హజ్రత్ ఆమర్ రజి ఆ ఆచారం ఏమిటి? అని అడిగారు. వారు ఇలా తెలిపారు. ఈ మాసపు 11 రాత్రులు గడిచిన తరువాతమేము ఒక కన్యను వారి తల్లిదండ్రుల అనుమతితో వారి సమక్షంలోనే వారికి నూతన వస్త్రా అలంకరణ చేస్తూ, ఆభరణాలను తొడిగించి, ఆ కన్యను ఆ నదిలో వేస్తాము. అనగా నది ముఖ ద్వారములో వేస్తాము అని తెలిపారు. హజ్రత్ అమర్‌రజి వారితో ఇస్లాంలో ఇలాంటి ఏ ఆచారము లేదు. నిశ్చయముగా ఇస్లాం ఇలాంటి గత ఆచారాలను రూపుమాపుతుంది అని తెలిపారు.

ఫలితముగా వారు మౌనంగానే ఉండిపోయారు. చివరికి నైలు నది ఎండిపోయింది. నైలు నది ఆ రోజులలో ఏ మాత్రం ప్రహించడం లేదు. ప్రజలు తమ ప్రాంతాలను వదిలివేయాలని నిశ్చయించుకున్నారు. హజ్రత్ అమర్ రజి ఈ పరిస్థితులను చూసి హజ్రత్ ఉమర్ రజికు ఒక లేఖ వ్రాసారు. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అమర్ రజికు సమాధానంను పంపారు. మీరు చెప్పనది నిశ్చయముగా సత్యమే. నిశ్చయముగా ఇస్లాం అలాంటి గత దురాచారాలన్నింటిని రూపు మాపుతుంది. వారు రజి ఆ లేఖలో ఒక చిన్న చిట్టిని వ్రాసి పంపారు. దానిని గూర్చి హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అమర్ రజికు ఈ విధముగా వ్రాసారు. నీకు వ్రాసిన లేఖలో ఒక చిట్టిని కూడ పంపిస్తున్నాను. నీవు దానిని నైలు నదిలో వేయుము. హజ్రత్ ఉమర్ రజి లేఖ హజ్రత్ అమర్ రజికు చేరిన పిదప వారు ఆ చిట్టిని తిసి చూశారు. అందులో ఈ విధముగా వ్రాసి ఉన్నది. అల్లాహ్ దాసుడు ఉమర్ బిన్ ఖత్తాబ్ అమీరుల్ మోమినీన్ తరుపున ఈజిప్ట్‌లో ప్రవహిస్తున్న నైలు నదికి వ్రాయునదేమనగా, అమ్మా బాఅద్, ఒకవేళ నీవు నీ స్వంతముగా ప్రవహిస్తున్నచో ఇక ముందు కూడ ప్రవహించకుము. ఒకవేళ అల్లాహ్ తాలా నిన్ను ప్రవహిపంజేస్తున్నచో నేను ఏకేశ్వరుడైన అల్లాహ్‌తో దుఆ చేయుచున్నాను. అతడే నిన్ను ప్రవహింపజేయును. హజ్రత్ అమర్ రజి ఆ చిట్టిని క్రైస్తవుల పండుగకు ఒక రోజు ముందు నైలు నదిలో వేశారు. ఉదయం వేళ వరకు అల్లాహ్ తాలా 16 గజాల ఎత్తులో నైలు నదిని ప్రవహింపజేశాడు. అలా అల్లాహ్ తాలా ఈజిప్ట్ ప్రజల ఆ దురాచారమును అక్కడితోనే అంతమొందించాడు. (తారీఖుల్ ఖులఫా జలాలొద్దీన్ సుయోతి, ఉమర్ బిన్ ఖత్తాబ్, పుట 100, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1999).

అనేక మంది చరిత్ర కారులు ఈ దురాచారమునుగూర్చి పేర్కొన్నారు. దానిని బలపరిచారు. కాని ముహమ్మద్ హుస్సైన్ హైకల్ మాత్రం హజ్రత్ ఉమర్ రజి జీవిత చరిత్రలో ఈ దురాచారము ఏదియు లేదని ఖండించారు. (సయ్యదినా హజ్రత్ ఉమర్ ఫారూఖే ఆజం, రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 673, ఇస్లామీయ కుతుబ్ ఖాన లాహోర్) మొత్తానికి ఇదొక ఘటన.

మరల హజ్రత్ సారియా రజి చేస్తున్న యుద్ధంలో హజ్రత్ ఉమర్ రజి మాటలు వినిపించు విషయంను గూర్చి గతంలో కూడ తెలిపాను. ఇక్కడ కూడ ఆ ఆంశను గూర్చి దుఆల ఆమోద శీర్షికన కొద్దిగా ప్రస్తావించెదను. ఇది అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక వ్యవహారం. తారీఖే తబ్రీలో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ సారియా బిన్ జునీమ్ ను ఫసా మరియు బజిద్ ప్రాంతాల వైపు యుద్ధం కోసం పంపారు. వారు అక్కడి చేరుకొని ప్రజలను ముట్టడి చేవారు. అక్కడి ప్రజలు వారి మిత్రు దేశాలవారిని సహాయంను ఆర్జించారు. వారందరు ముసల్మానుల సైన్యంతో పోరాడడం కోసంఎడారి ప్రాంతంలో ఏకమైయ్యారు. వారి సంఖ్య అధికమైనప్పుడు వారు బయటికి వచ్చి ముసల్మానులను చుట్టు ముట్టారు. హజ్రత్ ఉమర్ రజి జుమా రోజు జుమా ప్రసంగం ఇస్తున్నారు. ఆ క్రమంలోనే వారు యా సారియతుబ్బు జునైం అల్ జబల్ అల్ జబల్ అని అన్నారు. అనగా ఓ సారియా ఇబ్నే జునైం పర్వతము, పర్వతము. ముసల్మానుల సైన్యం చోటనే సమీపంలో ఒక పర్వతం గలదు. ఒకవేళ వారు దాని వెనకాల ఉండి యుద్ధం చేసినచో శత్రువులు ఒకవైపు నుండి దాడి చేయగలరు. కావున వారు పర్వత అంచుకు వెళ్ళిపోయారు. ఆ తరువాత యుద్ధం చేశారు. శత్రువులు ఓటమి పాలైనారు. చాలా ఎక్కువ యుద్ధ సంపద లభించినది. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 553–554, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ ఘటనను ఇలా తెలిపారు: అనుచరుల ద్వారా కూడ చాలా అద్భుతాలు వెలువడ్డాయి.

(బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 654, అనుబంధం యొక్క అనుబంధం సంఖ్య 4).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పూర్తి ఉపదేశమును గత జుమాలో చదివి వినిపించాను. కావున నైలు నది ప్రవహించు విధానంను మనంచూసినచో అది కూడ నిజమైన ఘటనయే అని చెప్పడంలో ఎలాంటి అనుమానం లేదు. కొందరే అది నిజం కాదని భావిస్తుంటారు.

హజ్రత్ ఉమర్ రజి టోపి శుభములు మరియు రోమన్ సామ్రాజ్య ఖైసర్‌కు చెందిన ప్రస్తావనను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి కాలంలో ఒకసారి ఖైసర్‌కు చాలా భరించలేని తలనొప్పి కల్గింది. అన్ని రకాలుగా వైద్యం చేసిన కూడ ఎలాంటి ప్రయోజనం లేకుండెను. ఎవరో ఒకరు హజ్రత్ ఉమర్ రజికు మీ పరిస్థితిని గూర్చి వివరముగా వ్రాసి పంపండి, వారి నుండి శుభసూచికగా ఏదేని వస్తువును కోరండి. వారు మీ కోసం దుఆలు చేస్తారు, శుభప్రదమైన వస్తువును కూడ పంపిస్తారు, వారి దుఆల వలన మీకు తప్పకుండా స్వస్థత లభిస్తుంది అని సలహా ఇచ్చారు. వారు హజ్రత్ ఉమర్ రజి వద్దకు తమ రాయబారిని పంపారు. హజ్రత్ ఉమర్ రజి వారు గర్వం గల ప్రజలని, వారు నా వద్దకు ఉద్దేశ రహితముగా రారని భావించారు. అతడు బాధలో ఉన్నందునే తన రాయబారిని నా వద్ద పంపాడు. ఒకవేళ నేను మరేదైన శుభప్రదమైన వస్తువును పంపినచో దానిని చులకనగా భావించి ప్రక్కకు పడవేయవచ్చును. కావున నేను పంపే వస్తువు అతనికి శుభములను చేకూర్చడమే గాకుండా వారి అహంను కూడ అంతం చేయునది కావాలని ఆలోచించారు. అందుకే వారు తమ ఒక పాత టోపిని అది అక్కడక్కడ చిరిగి ఉన్నది. మూలకు ఉన్నందున నల్లబడిపోయింది కావున దానిని శుభసూచికముగా ఇచ్చారు. అతడు ఆ టోపిని చూడగానే అతని చాలా అయిష్టత కల్గింది. అతడు ఆ టోపిని ధరించలేదు కాని అల్లాహ్ తాలా వారికి తెలియజేయునదేమనగా మీకు ఇక నుండి శుభములు కావలసి యున్నచో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే లభిస్తాయి. అతనికి ఎంతగా తల నొప్పి బాధించిందనగా, అతడు తన సేవకులను ఉమర్ రజి పంపించిన టోపిని తీసుకొని రండి, నేను దానిని తలపై ధరిస్తాను అని ఆదేశించాడు. మొత్తానికి అతడు అతడు ఆ టోపిని ధరించాడు. అతని తల నొప్పి పూర్తిగా తగ్గిపోయింది. అతనికి 8 రోజులకు, 10 రోజులకు ఒకసారి తల నొప్పి వచ్చేది. కావున అతడు దర్బార్‌లో కూర్చున్న ప్రతిసారి హజ్రత్ ఉమర్ రజి పంపిన మురికి పట్టిన టోపిని ధరించి కూర్చునేవాడు. అలా అలవాటు అయిపోంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా అతనికి చూపించిన ఈ సంకేతంలో మరొక విషయం కూడ దాగి ఉన్నది. (అదేమనగా) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక అనుచరుడిని ఖైసర్ బంధించాడు. ఆ అనుచరుడికి పంది మాంసంను తినిపించాలని అతడు ఆదేశించాడు. ఆ అనుచరుడు ఆకలి దప్పికలతో ఉన్నాడు కాని పంది మాంసంను ముట్టుకోలేదు. తప్పని పరిస్థితులలో పంది మాంసంను తినవచ్చునని ఇస్లాం అనుమతించిన కూడ ఆ అనుచరుడు మాత్రం వాసన కూడ చూడలేదు. చాలా రోజులు ఆకలితో అలమటించి మరణిస్తున్న సమయంలో ఖైసర్ అతనికి రొట్టె ముక్కలను ఇచ్చాడు. ఆ తరువాత అతనికి కొంత శక్తి వచ్చింది. మరల ఆ అనుచరుడికి పంది మాంసమే తినిపించండి అని ఆదేశించేవాడు. అలా అతడు ఆ అనుచరుడిని బ్రతకకుండా, చనిపోకుండా ఇబ్బందికి గురి చేసేవాడు. మీరు ఆ ముసల్మానుడిని బంధించినందుకే మీకు తల నొప్పి వచ్చిందని ఎవరో చెప్పారు. కావున మీరు ఉమర్ రజితో మీ కోసం దుఆలు చేయించుకోవడం మరియు శుభసూచికను యాచించడమే శ్రేయస్సుకరం అని సలహా ఇచ్చాడు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అతనికి తమ టోపిని ఇచ్చి పంపారు. ఫలితముగా అతనికి తల నొప్పి నుండి ఉపశమనం లభించినది. దానికి ప్రభావితుడై అతడు ఆ అనుచరుడిని వదిలి వేశాడు. ఇప్పుడు చూడండి! ఖైసర్ ఒక అనుచరుడిని ఇబ్బందికి గురి చేయగా, అల్లాహ్ తాలా అతనిని శిక్షించడం కోసం అతనికి తల నొప్పిని కల్గించాడు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 06-13 JAN 2022 Issue No. 1-2.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఒక వ్యక్తి హ్రజత్ ఉమర్ రజితో దుఆ చేయించుకో, వారి నుండి శుభసూచికను యాచించుము అని సలహా ఇస్తున్నాడు. ఆ శుభసూచికను పంపినప్పుడు ఖైసర్ తల నొప్పి మాయమైపోతుంది. అల్లాహ్ తాలా ఈ విధముగా ఆ అనుచరుడికి విముక్తిని కల్గించాడు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను వారిపై బహిర్గతం చేశాడు. (సేరే రూహాని, (4) అన్వారుల్ ఉలూమ్, సంపుటి 19, పుట 536-537).

తఫ్సీర్ రాజి లో ఈ విధముగా గలదు. ఖైసర్ హ్రజత్ ఉమర్ రజికు ఈ విధముగా వ్రాసాడు. నాకు తలనొప్పి ఉన్నది. ఎంతకు తగ్గడం లేదు. మీరు నా కోసం ఔషదాన్ని పంపించగలరు. అందుకు హ్రజత్ ఉమర్ రజి అతని కొరకు ఒక టోపిని పంపించారు. ఆ టోపిని అతడు తలపై పెట్టుకున్నప్పుడు అతని తల నొప్పి మాయమయ్యేది. టోపి తీసినచో మరల తల నొప్పి మొదలయ్యేది. ఈ విషయాన్ని చూసి అతడు ఆశ్చర్యపోయాడు. అతడు టోపిలో వెదకడం ప్రారంభించాడు. అందులో ఒక చిట్టి దొరికింది. అందులో బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం అని వ్రాసి ఉన్నది. ఇలా తఫ్సీరే రాజి లో గలదు. (తఫ్సీరే కబీర్ ఇమాం రాజి, సంపుటి 1, పుట 143, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

హ్రజత్ ఉమర్ రజి కొన్ని దుఆలను చేశారు. అవి ఇలా గలవు. అమర్ బిన్ మైమూన్ ఇలా తెలిపారు. హ్రజత్ ఉమర్రజి ఈ దుఆను పఠించేవారు. అల్లాహుమ్మ తవఫ్ఫని మఅల్ అబ్రారి వలా తుఖల్లిఫ్ని ఫిల్ అష్రారి వఖిని అజాబన్నారి వఅల్ హిఖ్ని బిల్ అఖ్యారి ఓ అల్లాహ్! పుణ్య పురుషులతో పాటు నాకు మరణాన్ని ప్రసాదించుము. చెడ్డ వారి నుండి నన్ను దూరంగా ఉంచుము. నన్ను నరకపు శిక్షల నుండి కాపాడుము. నాకు పుణ్యాత్ముల సాన్నిహిత్యాన్ని అనుగ్రహించుము. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్ , సంపుటి 3, పుట 177, జికర్ హిజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ అహాయ అత్తారాసుల్ అరబి 1996).

యహయా బిన్ సయీద్ బిన్ ముసయ్యబ్ ఇలా ఉల్లేఖించారు. హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి మనా నుండి తిరిగి వస్తున్న సమయంలో తమ ఒంటెను అబ్తహ ప్రాంతంలో కూర్చోబెట్టారు. అబ్తహ్ లోయలో నుండి రాళ్ళ కుప్పను ఒకటి ఏర్పాటు చేశారు. దానిపై తమ దుప్పటికి పర్చి పడుకున్నారు. తమ చేతిని ఆకాశం వైపు చూపిస్తు ఇలా దుఆ చేశారు. అల్లాహుమ్మ కబురత్ సిన్ని వజుఫత్ ఖువ్వతి వన్తషరత్ రియ్యతి ఫఖ్బిజ్ని ఇలైక ఘైయిర ముజయ్యిఇన్ వలా ముఫర్రితిన్ ఓ అల్లాహ్ నాకు వయస్సు పైబడింది. నా శక్తి సామర్ధ్యములు తగ్గిపోతున్నాయి. నా చూపు మందగించినది కావున నన్ను బలహీన పర్చకుండా నన్ను వృదా చేయకుండా నాకు మరణాన్ని ప్రసాదించుము. మొత్తానికి జుల్ హజ్జా మాసం పూర్తి గాకముందే ఉమర్ రజిపై దాడి జరిగింది. వారు అమరులైనారు. (ఉసదుల్ ఘాబా, సంపుటి 4, పుట 162, ఉమర్ బిన్ ఖత్తాబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

హ్రజత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. కరువు రోజులలో హ్రజత్ ఉమర్ రజి ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదేమనగా వారు రజి ప్రజలు ఇషా నమాజ్ చదువించిన తరువాత తమ ఇంటికి చేరుకునేవారు. చివరి రాత్రి వరకు వరుసగా నమాజ్లు చేసేవారు. ఆ తరువాత వారు బయటికి వెళ్ళేవారు. మదీనాకు నలువైపుల గస్తి నిర్వహించేవారు. ఒకరాత్రి సహేరి సమయంలో వారు రజి ఇలా దుఆ చేస్తుండగా నేను విన్నాను. అల్లాహుమ్మ లా తజ్అల్ హలాక ఉమ్మతి ముహమ్మదిన్ అలా యదయ్య ఓ అల్లాహ్! నా చేతుల మీదుగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజాన్ని నాశనం చేయకుము. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 237, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్హు ఈ విధముగా తెలిపారు: మానవుడు అల్లాహ్ తాలాతో ప్రత్యకమైన ప్రార్ధనలు చేస్తూ ఉండాలి. ప్రజలు వారిని చెడుగా భావించిన, మంచిగా భావించిన వాటిని పట్టించుకో కూడదు. తెలిసి తెలిసి తమ స్థితిగతులను చెడుగా మార్చుకోవడం ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పించిన దుఆ ద్వారా తప్పని తెలుస్తుంది. ఆ దుఆ ను ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉమర్ రజికు నేర్పించారు. ఆ దుఆ ఇలా గలదు. అల్లాహుమ్మ జ్అల్ సిరీరతి ఖైరన్ మ్మిన్ అలానియ్యతి వజ్ అల్ అలా నియ్యతి స్వాలిహన్ ఓ అల్లాహ్! నా అంతర్గతను నా బహిర్గత కంటే ఎక్కువ పవిత్రముగా చేయుము. నా బహిర్గతను కూడ బాగుగా ఉంచుము. (హఖాయిఖుల్ ఫుర్ఖాన్ , సంపుటి 4, పుట 482)

హ్రజత్ ఉమర్ రజి మస్జిదే నబ్వీని మరియు నమాజ్ పట్ల శ్రద్దను చూపు విషయంను గూర్చి ఈ విధముగా కథనాలు గలవు. హ్రజత్ సాయిబ్ బిన్ జైద్ రజి ఇలా తెలిపారు. వారు ఇలా తెలిపారు. నేను మస్జిద్లో నిలబడి ఉన్నాను. ఒక వ్యక్తి నాపై చిన్న రాయిని విసిరాడు. నేను అతని వైపు చూడగా అచట హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఉన్నారు. వెళ్ళుము వారి ఇద్దరిని నా వద్దకు తీసుకొని రమ్ము. ఆ ఇరువురు వ్యక్తులు గట్టిగట్టిగా మాట్టాడుకుంటున్నారు. నేను ఆ ఇరువురిని తీసుకొని వచ్చాను. హ్రజత్ ఉమర్ రజి ఇలా అన్నారు. మీరు ఇద్దరు ఎవరు? ఎక్కడి నుండి వచ్చారు?. వారు ఇలా సమాధానం ఇచ్చారు. మేము తాయిఫ్ నుండి వచ్చాము. అందుకు హ్రజత్ ఉమర్ అజి వారితో ఇలా అన్నారు. ఒకవేళ మీరు ఈ నగర వాసులైనచో నేను మిమ్ములను శిక్షించేవాడిని. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్లో మీరు గట్టిగట్టిగా మాట్లాడుచున్నారు. (సహి బుఖారి, కితాబు స్వలాత్, బాబ్ రఫిఅ సౌత ఫిల్ మస్జిద్, హదీస్ 470).

హ్రజత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు: హ్రజత్ ఉమర్రజి ఈ విధముగా వ్యవహరించేవారు. వరుసలు నమాజ్ చేయువారితో సరికానంత వరకు అల్లాహ్ అక్బర్ అని పలికేవారు కాదు. వరుసలను చక్కదిద్దుటకు ఒక వ్యక్తిని నియమించారు. అబూ ఉస్మాన్ నహెది ఇలా తెలిపారు: నమాజ్ కోసం అఖామత్ పలుకునప్పుడు హ్రజత్ ఉమర్ ఖిబ్లా వైపు వీపు త్రిప్పిప్రజల వైపు ముఖమును చూపి ఇలా అనేవారు. ఓ ఫలానా! ముందుకు జరుగుము, ఓ ఫలానా! వెనుకకు జరుగుము. అనగా వరుసలను సరిచేసేవారు. మీరు మీ వరుసలను చక్కగా చూసుకోండి. వరుసలు సరి చేయబడిన తరువాతే వారు ఖిబ్లా వైపు ముఖమును త్రిపి అల్లాహ్ అక్బర్ అని పలికేవారు. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇబ్నే జూజి పుట 165, ప్రచురణ అల్ మిస్రియత్ అల్ అజ్హర్)

హ్రజత్ ఉమర్ రజి ఆర్థిక త్యాగాలను గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు. ఇంకా చాలా కథనాలు గలవు. హ్రజత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు. హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఖైబర్లో కొంత భూమిని పొందారు. ఆ విషయాన్ని గూర్చి వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో చర్చించుటకు వచ్చారు. వారు రజి ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్! నేను ఖైబర్లో కొంత భూమిని కొనుగోలు చేశాను. నా దృష్టిలో అంతకు మించిన మరోక ఆస్తి నాకు లేదు. మీరు ఈ విషయంలో నాకు ఎలాంటి సలహాను ఇస్తున్నారు. అందుకు హుజూర్ (స) ఇలా తెలిపారు. ఒకవేళ నీవు కోరుకున్నచో ఆ భూమిని అంకితం చేయుము. దాని లాభాలను పెదలకు పంచి పెట్టుము. నాఫిఅ ఇలా తెలిపారు. హ్రజత్ ఉమర్ రజి ఆ భూమిని దానం చేశారు. దానిని ఎవరు అమ్ముకోకూడదు, ఎవరు ఇతరులకు బహుమానంగా ఇచ్చుకోకూడదు. వారసులు దానిని పంచుకోకూడదు అనే నిబంధనను విధించారు. అలా వారు ఆ భూమిని పెదలకు, నిస్సహాయులకు, బందువులకు, బానిసలను విడిపించుటకు, దైవ మార్గంలో ఖర్చు చేయుటకు, బాటసారులు, అతిథుల కొరకు అంకితం చేశారు. ఆ భూమిని పర్యవేక్షించువారు అందులో నుండి స్వయముగా అవసరానికి అనుగుణముగా తినవచ్చును, ఇతరులకు తినిపించవచ్చును. కాని లాభాలను దాచుకోకూడదు. (సహి బుఖారి, కితాబుల్ షరూత్, బాబ్ షరూత్ ఫిల్ వఖ్ఫ్, హదీస్ 2737).

ఇది వారిమనస్సులో ఉన్నటు వంటి భయం, దైవభీతి. మొత్తానికి ఇంకా కొన్ని ఆంశాలు గలవు వాటిని ఇక ముందు ప్రస్తావించెదను. ఇన్షా అల్లాహ్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz